రత్తకొండ !!

రచన: కంచర్ల రమణ

చింతపల్లి నల్లకలువను గుర్తుకుతెస్తోంది. చుట్టూ ఉన్న కొండలు రేకుల్లాఉంటే, మధ్యనున్న దుద్దులా ఉంది చింత పల్లి ఊరు.

నర్సీపట్నం నుండి వచ్చేబస్సు కోసం యెదురుచూస్తూ అప్పటికి పదకొండవసారి అలా అనుకున్నాడు రెడ్డి, చింతపల్లి గురించి. !

రెడ్డి చింతపల్లి తాలూకాఫీసులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. ఉద్యోగంలో చేరాక, ఆ వూర్లోనే మొదట పోస్టయ్యాడు. అక్కడకు వచ్చి సుమారు సంవత్సరంకావస్తోంది.

రెడ్డి కింకాపెళ్లికాలేదు. కాలేజీచదువు పూర్తయిన వెంటనే ఉద్యోగప్రయత్నంచేసాడు. దొరికింది. చేరిపోయాడు.

రెడ్డి చిన్నప్పటినుంచీ పట్నం వాతావరణంలో పెరిగిన వాడేమో, కొండలమధ్య జీవితం దుర్భరంగా వుంటుందని భావించాడుమొదట. కానీ, చింతపల్లిలో ఉండడం ప్రారంభించాక, ఆ అభిప్రాయం దానంతటదే మారి పోయింది. అక్కడి నిర్మల ప్రశాంత వాతావరణంలో ఇన్నాళ్లూ తనేం పోగొట్టుకొన్నాడో అర్థంచేసుకొన్నాడు. ఆసంగతే, పదేపదే తన ఉత్తరాల్లో, తన స్నేహితులకు బంధువులకు రాస్తూవచ్చాడు. కొన్నాళ్ల తనతో పాటు చింతపల్లి ఏజన్సీ జీవితాన్ని అనుభవించి పలవరించమని వాళ్లను చింతపల్లికి ఆహ్వానించాడు.

ఆ ఆహ్వానం అందుకొని రెడ్డి ముఖ్యస్నేహితులు, శాస్త్రి, వర్మ, గుప్త వస్తున్నారు ఆవాళ. వాళ్ల కోసమే యెదురు చూస్తు

న్నాడు రెడ్డి, బస్టాపులో నించుని.

పదింపావుకు రావాల్సిన బస్సు పావుతక్కువ పదకొండయినా లేదు.

ఊరకనే చిరాకెత్తిపోకుండా, కాసేపునీలికొండలవైపూ,కాసేపు రోడ్డువైపూ చూస్తూనిలుచున్నాడు.

ఇంకో అయిదునిముషాల టైము నత్తనడక నడిచింది. రోడ్డు చివరికంటూ, కొండలోకి చూపుసారించాడు.

బస్సు కన్పించింది.

రెడ్డి మనస్సు ఆనందంతో వెర్రిగంతులువేసింది.

ఇంకోపదినిముషాల్లో బస్సు వచ్చి అతని ముందు ఆగింది. అతను చూస్తున్నట్టుగానే, అందులోంచి అతని స్నేహితులు ముగ్గురూ దిగారు.

కాలేజీనుంచి విడిపోయాక, వాళ్లను చూడ్డం అదే మొదటి సారేమో, వాళ్లను కౌగలించు కొన్నంత పనిచేసాడు రెడ్డి.

2

మధ్యాహ్నంభోజనాలయ్యాక, కాసేపు విశ్రాంతి తీసుకున్నాక, రెడ్డి స్నేహితులు ముగ్గురూ మూకుమ్మడిగా అడిగారు.

"ఒరేయ్! ఊరుచాలా బావుంది. వాతావరణం అంత కన్నా బావుంది. కాని, మాకు థ్రిల్ అండ్ అడ్వెంచర్ కావాలి. చెప్పు. ఏమన్నా అవకాశంఉందా?" అని.

"అవే కావలిస్తే బడుద్ధాయిలూ యీకొండల్లోకి యెందుకు వెళ్లడం? మీరున్నచోటే దొరుకుతాయిగదా"! అంటూాతన చేతిలోని పెద్దస్టీలు కారియర్ టేబిలు మీద ఉంచాడు రెడ్డి.

"యేమిట్రోయ్ అది?" ఆత్రుతగా అడిగారు స్నేహితులు.

శాస్త్రి ముందుకొచ్చి, కారియర్ మూతతీసి చూసాడు. అందులో పచ్చనిగెంజి లాంటిద్రవం ఉంది.

"దీన్నిజీలుగుకల్లు అంటారు. మీారు యూరోజువర!
తాగిన ఖరీదైన బీరులన్నీ దీనిముందు దిగదుడుపే" అని ౌ
హుషారుగా అనగానే "అద్గదీ! అలాగుండాలి. రానీరా! నాయుః
అంటూ నాలుగుగ్లాసులు తెచ్చి టేబిలు మీాద పెట్టాడువ:

కేరియర్‌లోని జీలుగుకల్లు గ్లాసుల్లోకి వంపాడు రె
క్షణం ఆలస్యంచెయ్యకుండా.!

"చీర్స్!" అంటూ రెడ్డి స్నేహితులు గ్లాసులు యెత్తిపట
కున్నారు మరుక్షణంలోనే.

తనూటిగ్లాసు అందుకున్నాడు రెడ్డి., "ఛీర్స్!" చెప్పా

కాస్త పుల్లగా, కాస్త వగరుగా ఉన్నజీలుగుకల్లు పుక్కిట బ
చప్పరించి, గుటకేసి "వహ్వా!" అంటూ మెచ్చుకున్నాడు వ
అతనికి వంతపలికారు, శాస్త్రి, గుప్త.

అడపాతడపా నాలిక తడుపుకోవడం రెడ్డికి అలవాటుంది
జీలుగుకల్లు తాగడంఅదే ప్రథమం. జీలుగుకల్లు రు
అదిచ్చే కైపుగురించి తనకో క్లర్కు చెప్పినపుడు నమ్మ
పోయాడు.

అదిప్పుడు రుచి చూసాక, అతని మాటల్లో అతిశయో
అణు మాత్రంలేదని గ్రహించాడు రెడ్డి.

తన స్నేహితులకు వినూత్న అనుభవాన్నొకదాన్ని యి
గలుగుతున్నందుకు పొంగి పోయాడు లోలోన.

కల్లుకైపు మెల్లగా నసాళానికి యెక్కుతుంటే అడిగా
శాస్త్రి. "ఆ! యిప్పుడు చెప్పు! యింకేమిటి రుచిచూపిం
దల్చుకున్నావు మాకు".

"ముందిది కానీండిరా. ఆ తరువాత మాట్లాడుకుందాం
అన్నాడు రెడ్డి మూడోసారి గ్లాసులు నింపుతూ.

"అలా పనికిరాదు. చెప్పాల్సిందే." అన్నారు ముగ్గు

్రతులు ఒక్క సారిగా.
"అయితే...... తప్పదా?" యిబ్బందిగా మొహం పెట్టి న్నాడు రెడ్డి.
"అంతే" అన్నట్టుగా మొహాలు పెట్టారు రెడ్డి స్నేహి లు.
"ఇక్కడకు పాతిక మైళ్ల దూరంలో 'రత్తకొండ' అనే ండ పల్లె ఉంది." చెప్పడానికి ఉపక్రమించాడు రెడ్డి.
దీక్షగా వినసాగారు అతని స్నేహితులు. "అక్కడ స్త్రీలు తిమామ్మ కొండ స్త్రీల్లా ఉండరు. పచ్చగా, పొడుగ్గా ంటారు. సహజ సౌందర్య విషయంలో యే యితర ప్రాంతాల స్త్రీలకూ తీసి పోరట. ఈ స్త్రీలకున్న ప్రత్యేకత యేమంటే మ కిష్టమైన మగాడితో సంచరించే స్వాతంత్ర్యముందట. ులల మీద మోకాళ్ల దిగని మూరెడు ముతకగుడ్డ, రొమ్ము ్ర నామ మాత్రంగా కప్పుతూ ఆ భుజంమీద నుంచి యీ ుజంమీద కుండే రెండు బారల వల్లె వాటు తప్ప నగ్నంగానే వుపిస్తారట." ఆగాడు రెడ్డి, గ్లాసులోని ద్రవాన్ని త్రాగేం ుకు.
జీలుగు కల్లుకైపుకు రెడ్డి చెప్పే మాటలు తోడయ్యాయి. ్రతులకళ్లముందు అందమైన అమ్మాయిలు దిసమొలలతో ర్శన మిచ్చారు.
"ఒరేయే! మమ్మల్నక్కడికి తీసుకెళ్లరాదూ?" అడిగేసాడు ర్మ, యిహ ఉండ బట్టలేక.
"తీసుకెళ్లవచ్చు. కాని, ఆ ఊరు రోడ్డు ప్రక్కన లేదు. ారంగా దట్టమైన అడవుల మధ్య, పర్వత సానువుల్లో ుక్కడికి పాతికమైళ్ల దూరంలో ఉంది." చెప్పాడు రెడ్డి.
"అంత అందమైన ఆడవాళ్లున్న ఊరు రోడ్డు ప్రక్కన

ఉండక అడవి మధ్యన ఉండడమేమిటి?'' అన్నాడు శాస్త్రి చేతికి చిక్కినదేదో జారి పోయిన వాడిలా, నిరాశగా.

''అందమైన పువ్వులు చెట్ల కొమ్మల మీద ఉంటాయి వాటి వేళ్లలో ఉండకుండా. ఎందుకు'' వాఖ్యానించాడు గుప్త

జీవితాన్ని ఒ పుస్తకం లాగు చదివి, దాంట్లో తను చదిన ప్రతి విషయాన్ని సాకల్యంగా ఆకళింపు చేసుకోవాలనే తత్త్వ గలవాడు గుప్త. అతని మొహం చూస్తుంటే, ఏదో దీరా లోచన చేస్తున్నట్టనిపిస్తుంది.

''నీ వేదాంతంతో మా హుషారు చెడగొట్టకురా'' కసుర కున్నాడు వర్మ.

''అది కాదురా. రత్తకొండ అనే పేరు ఎక్కడో చది నట్టు లేదా ఎవరో చెప్పగా విన్నట్టు గుర్తుంది. కాని యెక్కడ చదివానో, యెవరు చెప్పగా విన్నానో గుర్తు రావడ లేదు'' అన్నాడు గుప్త.

అతడి మాటలు మరి పట్టించుకోకుండా ''యింకా చెప్పరా ఆ వూరు గురించి'' అంటూ రెడ్డిని తొందర చేసారు శాస్త్రి వర్మ.

''ఇహ చెప్పడానికేం లేదు. ఆ స్త్రీలు మనల్నెవరైనా నచ్చుకుంటే మామూలు విందు భోజనంతో పాటు వలపు విందుకూడా చేస్తారు. లేదా మనల్ని వెనక్కి తిరిగి పొమ్మం టారు. మనం యేమన్నా, దురుసుగా, మూర్ఖంగా ప్రవర్తి చామా, మన తలకాయలు ఉండవలసిన చోటున ఉండవు,' చెప్పడం ముగించాడు రెడ్డి.

వర్మకు కోపం ముంచు కొచ్చింది.'' ఎవడు చెప్పాడ్రా నీ కథ?'' అంటూ లేచాడు రెడ్డి మీద.

అతడ్ని తిరిగి కూచో బెడుతూ ''ఒరేయ్, ఎవడో చెప్పాడ

నాకు. నేను నీకు చెప్పాను. నమ్ము, లేక పోతే మానెయ్''
అన్నాడు రెడ్డి.

''నమ్మడం నమ్మక పోవడం యెందుకు? నేను అక్కడికి వెళ్తాను. మీరందరూ వస్తారా లేదా?'' అన్నాడు వర్మ ఆవేశంగా.

''నేను మాత్రం రాలేను. ఆఫీసులో యిన్స్పెక్షనుంది కొద్ది రోజుల్లో. శెలవు రెండు రోజులకు మించి దొరకదు'' చెప్పాడు రెడ్డి తన సంగతి.

''మరి మీరేమంటార్రా ?'' గుప్త, శాస్త్రిలవైపు చూసి. అన్నాడు వర్మ

ఆ యిద్దరూ వెంటనే జవాబు యివ్వలేదు.

రెండు నిముషాల మవునానంతరం గుప్త అన్నాడు.

'రెండ్రోజులు వుండ డానికే వీలు చూసుకుని వచ్చాను. రత్నకొండకుపోయి రావాలంటే రెండు రోజులు పడుతుంది. ఇహ, అక్కడ ఒక్క రోజన్నా ఉండక పోతే యేంబావుంటుంది. నాకు కూడా వీలు పడదు. నేనూ రాలేను. సారీ?'' వర్మకు పిచ్చా కోపం అందుకుంది.

''కోమటి పిరికి అని అనిపించుకున్నావురా యెలాగయినా. మీరెవ్వరూ రాకపోయినా, నే నొక్కడ్నే వెళ్తాను. ఈ రెడ్డి గాడి కట్టుకథ సంగతి తేలుస్తాను......ఒరేయ్, నువ్వేమంటావురా శాస్త్రీ?'' అన్నాడు శాస్త్రివైపు చూసి.

శాస్త్రికి రత్నకొండ వెళ్లి అక్కడి స్త్రీలను చూసి అనుభవం గడించుకురావాలనుంది.

''రెడ్డి అన్ని యేర్పాట్లు చేస్తే, నేను రావడానికి సిద్ధమే'' అన్నాడు శాస్త్రి.

''అదీ అలాగుండాలిరా. నాకు నచ్చావురా బాగా'' వర్మ

శాస్త్రిని ఆకాశాని కెత్తేసాడు మెచ్చుకోలుగా.

తాము వెళ్లకపోయినా, వర్మతో కలిసి వెళ్లడానికి శాస్త్రి అంగీకరించినందుకు ఆనందించారు గుప్త, రెడ్డి.

వర్మ, శాస్త్రి రత్తకొండ వెళ్లడానికి మరునాడు యేర్పాట్లు చెయ్యడానికి ఒప్పుకున్నాడు రెడ్డి.

వర్మ, శాస్త్రి అటు రత్తకొండ వెళ్లగానే, తను విశాఖ పట్నం తిరిగి వెళ్లిపోతానని చెప్పాడు గుప్తా.

3

వర్మ, శాస్త్రి రత్తకొండ వెళ్లడానికి కావాల్సిన యేర్పాట్లు చెయ్యడానికి రెండు రోజులు పట్టింది రెడ్డికి.

పాతిక మైళ్లు ఏకబిగిన ప్రయాణం చెయ్యడానికి ఎవరూ ముందుకు రాలేదు, రోజుకు పది రూపాయల కూలీ ఆశ చూపినా. వర్మ, శాస్త్రి కూర్చుని ప్రయాణం చెయ్యడాని రెండూ, వారి సామాను మోసుకుని తీసుకెళ్లడానికి ఒకటి మొత్తం మూడు కంచర గాడిదలు కావాలి. రోజుకు, వాటి దాణా ఖర్చుపోను, అయిదు రూపాయల అద్దెకు, దొరికాయి ప్రయత్నించగానే.

ఎలాగయితేనేం, రెండో రోజు మధ్యాహ్నం రత్తకొండక గైడ్సుగా రావడానికి యిద్దరు కొండ వాళ్లు ఒప్పుకున్నారు

త్రోవలో తినడానికి కావాల్సిన రొట్టెలు, పళ్లు కొని పెద్ద మూట కట్టారు. రెండు మూడు సొరకాయలనిండా నీళ్ళు పట్టుకున్నారు. దారిలో దాహం వేస్తే త్రాగడానికి.

రత్తకొండకు ప్రయాణం మొదలైంది.

గాడిదలమీద కూర్చున్నారు, వర్మ, శాస్త్రి. వాటికి కట్టిన కళ్లేల్ని పట్టుకుని గైడ్సు నడుస్తున్నారు.

గాడిదలమీద యెక్కి ప్రయాణం చెయ్యడం మొదట

కొత్తగా ఉన్నా ఆ తరువాత మామూలుగా అనిపించింది.

ఎక్కడో లోయల్లోగాని, నీటి ఊటలుగాని, సెలయేళ్ళుగాని ఉండడం లేదు. లోయల్లోకి పోయి నీళ్ళు తేవడం చాలా ప్రమాదకరం. అక్కడ జంతువులు పొంచి ఉండి, నీరు త్రాగ డానికి వచ్చిన మనుష్యుల్ని ఎదుర్కోవచ్చు.

అలాంటి పరిస్థితుల్లో, తమ సొరకాయల్లోని నీళ్ళు అయి పోతేనో?.........సందేహం కలిగింది శాస్త్రికి.

తమతో వస్తున్న కొండవాళ్లను అడిగాడు.

"అలాగెప్పుడూ జరగదు బాబూ, మేం అంత దూరం పోము. మాకు తెలిసిన ప్రాంతాలకే......అంటే, నీళ్ళెక్కడ దొరుకుతాయో, దొరకవో తెలిసిన ప్రాంతాలకే వెళ్తాము. ......సొరకాయలనిండా వేడి గంజి వేసుకునిపోతే...... దాహం వేస్తున్నప్పుడు కొంచెం కొంచెం త్రాగుతే......నీళ్ల అవసరం ఉండదు......అయితే......దేముడు అన్నీయిచ్చాడు బాబూ మనిషికి......'ఇండుగ బద్దు' అని వుంటుంది బాబూ. దాన్ని తెగ్గోస్తే, పెద్ద కడవనిండా నింపుకోగలిగే నీళ్ళుకార్తాయి అందులోంచి. ఆ నీరు కాస్త వగరుగా ఉంటుందిగాని, మన చప్పికపోతుంది ఆ నీటితో" చెప్పాడు కొండవాడు.

కొంత దూరం అడవిలో ప్రయాణం అయ్యాక, కొండ వాడు ఒక ఇండుగ బద్దుని చూపించాడు. వర్మ కోరిక మీద, దాన్ని నరికి, అందులోంచి యే మాత్రం నీరు వస్తుందో కూడా చూపించాడు.

వచ్చిన నీరు వృథా పోనివ్వకుండ, తాము త్రాగినంత త్రాగి మిగతాది, ఖాళీ అయిన సొరకాయల్లో నింపారు కొండవాళ్ళు.

మధ్యాహ్నం ఒంటిగంట అయ్యేసరికి, మూడు కొండలు యెక్కి_ దిగి పోయారు.

కొండవాళ్లు తమకోసం గెంజీ అన్నం తెచ్చుకున్నారు. అయినా, తాము తెచ్చుకున్న పదార్థాల్లోంచి కొన్ని కొండవాళ్లకు యిచ్చారు శాస్త్రి, వర్మ.

కృతజ్ఞతా పూర్వకంగా అందుకుని వాటిని తిన్నారు కొండ వాళ్లు.

భోజనాలయ్యాక, చెట్లనీడల్లో ఒకగంటసేపు విశ్రమించాక, మళ్లీ ప్రయాణం ఆరంభించారు వాళ్లు.

"ఇంకా యిక్కడనుంచి యే మాత్రం దూరముంటుంది రత్నకొండ" అడిగాడు వర్మ.

"ఇంకో పది మైళ్లు ఉంటుంది బాబూ, సాయంకాలం ఆరవుతుండగా వెళ్లిపోతాం రత్నకొండ. కొంచెం ఆలస్యమైనా ఫరవాలేదు. వెన్నెల రాత్రుళ్లుకదా బాబూ, ఎంతో బాగుం టుంది అడివి" చెప్పాడు కొండవాడు.

"అబ్బ! యింకా పదిమైళ్లే!" అన్నాడు శాస్త్రి.

కొండవాళ్లు చెప్పినట్టుగానే ప్రయాణం కాస్త ఆలస్యం అయింది. రత్నకొండ కొద్దిదూరంలో ఉండగానే చీకటి పడింది. వెన్నెల వచ్చింది.

పాల వెన్నెల్లో స్నానమాడుతున్న అడవిని చూస్తుంటే, అనిర్వచనీయమైన ఆనందంతో ఉప్పొంగాయి, వర్మ శాస్త్రి మనస్సులు.

పెంకితనం కొద్దీ మొదలు పెట్టిన ప్రయాణం వృథా కాలేదనుకున్నారు.!

రాత్రి ఏడున్నర కావస్తుండగా, రత్నకొండ గ్రామాన్ని సమీపించారు.!!

4

నాలుగయిదు మైళ్లల్లో రత్నకొండ ఊరు వస్తుందనగా ఆ ప్రాంతపు నైసర్గిక స్వరూపంలో ఏదో మార్పువచ్చి

నట్టయ్యింది.!

ఎగుడు దిగుళ్లతో, దట్టమైన చెట్లతో నిండిన కొండలు, సమతల ప్రదేశంగా మారి పోయినట్టయింది. కనుచూపు మేరవరకూ పైర్లతోనిండిన పొలాలు, పళ్లతోటలు, వాటి మధ్యలో గుడిసెల్లో మినుకు మినుకు మంటూ దీపాలు అవు పించాయి.!

తాము అడవుల్లో గాకుండా కోస్తా జిల్లాలోకి ఏదో పల్లె ప్రాంతంలో ఉన్నట్టుగా ఉంది అనుకున్నాడు వర్మ.

రత్నకొండ ఊరిలో ప్రవేశించగానే, కొడవళ్ల లాంటి ఆయుధాలు చేత బట్టుకుని, పొడుగ్గా, బలిష్టంగా, మగ రాయుళ్లలా ఉన్న యిద్దరాడవాళ్లు ఎదురయ్యారు.

నాగరిక ప్రపంచంనుంచి వచ్చిన యిద్దరు యువకుల్ని, వారి గైడ్నుని తేరి పారచూసి ఆగమని సైగ చేసారు.

"ఎవరు మీారు? ఎక్కడికి వెళ్తున్నారు?" అధికార స్వరంతో అడిగారు, ఆ ఆడవాళ్లు.

శాస్త్రి వెంటనే జవాబివ్వడానికి సిద్ధమవుతుంటే, ఆపి "మమ్మల్నిలా ఆపడానికిగానీ ప్రశ్నించడానికిగానీ మీారెవరు?" అడిగాడు వర్మ.

"మేం కొండ రాణిగారి భటులం, మా గ్రామంలో ప్రవే శించే క్రొత్తవాళ్లను నిలిపి ప్రశ్నించే అధికారం మాకుంది. మాకు జవాబివ్వకుండా ఒక్కడుగు ముందుకు వెయ్యలేరు" చెప్పిందొకామె.

అప్పుడు చెప్పాడు వర్మ, తామెవ్వరో, అక్కడికి ఎందుకు వచ్చారో.

"అయితే, మాతోరండి. కొండరాణి వద్దకు తీసుకెళ్తాం." అన్నారు ఆ కొండస్త్రీలు.

వర్మ 'సరే', అని అనగానే, వాళ్ళి ఆ స్త్రీలు కొండ రాణి వద్దకు తీసుకెళ్ళారు.

ఊరు నలుచదరాకారంతో వుంది. మధ్యలో ఒ పెద్ద గుడిసె ఉంది.

దాని తీరు తెన్నులు చూసి, అదేకొండరాణి నివాసం అయ్యుంటుదని అర్థం చేసుకొన్నాడు వర్మ.

బాటసార్లను బయటనిలిపి, లోనికి పోయి రాణి అనుమతి పొంది వచ్చాకగాని, వారిని లోనికి తీసుకెళ్ళలేదు కొండస్త్రీలు

వెదురు బద్దలతో చేసిన, సోఫా అంత వెడల్పున్న కుర్చీలో నలబై, నలబై అయిదేళ్ల వయస్సులో ఉన్న ఓ స్త్రీ కూర్చుని ఉంది. ఆమె కిరువైపులా వెలుగుతున్న కాగడాలవల్ల, ఆ గుడిసెంతా వెలుగుతో నిండివుంది. ఆమెకు నడుం భాగం వద్ద యెర్రని ముతక గుడ్డ చుట్టబడి ఉంది. వక్షో భాగం మీాద యేలాంటి గుడ్డ లేకపోయినా, పెద్ద పెద్ద లోహపు రింగులు, పూసలపేర్లు కప్పి ఉన్నాయి. కొడవలి ఆకారంలో ఉన్న చిన్న కత్తి ఆమెకు కుడి ప్రక్క నడుంకు వ్రేలాడుతోంది

"మీారు మా అతిథులు. అలా కూచోండి" అంది రాణి చిరునవ్వు నవ్వుతూ.

వెదురు బద్దలతో చేసిన చిన్న స్టూల్స్ అవుపించగానే వాటిమీాద కూర్చున్నారు శాస్త్రి, వర్మ.

వారు కూర్చోగానే, మళ్లా రాణి మాట్లాడింది.

"మా వూరు చూడాలని వచ్చారట. యేముందిక్కడ? అడవి, కొండలు తప్ప" అంది రాణి.

"మాకు కొత్త కొత్త ప్రదేశాలు చూడాలన్నా, కొత్త మనుషుల్ని కలుసుకోవడమన్నా మహాసరదా. అందుకే యిలా వచ్చాం. మీా కభ్యంతరం లేకపోతే యిక్కడ రెండు రోజు

లుంటాం'' అందంగా అబద్ధం చెప్పాడు శాస్త్రి, తాము వచ్చిన కారణం గురించి.

''బావుంది. మంచి సమాధానం చెప్పావు'' అన్నట్టు శాస్త్రిని చూసి నవ్వాడు వర్మ.

''అలాగే'' అంది కొండ రాణి.

ఆ క్షణంలో యెందుకో రాణి మొహంలో అవ్యక్తమైన ఆనందం తొణికిస లాడుతోంది.

నాగరికంగా, అందంగా అవుపించే మగాళ్లను చూసి ఎన్నాళ్లయిందో వాళ్లకు? కొంపదీసి......తమను చూసి ఆమెకు కోరిక రగలడం లేదుగదా?......ఛీ, ఛీ, ముసల్ది. దీనితో సరస మేమిటి? అనుకున్నాడు వర్మ, రత్తకొండ స్త్రీల గురించి రెడ్డి చెప్పింది గుర్తొచ్చి.

రాణి తన కుడి ప్రక్కనున్న ద్వారంవైపుకు తిరిగి, చప్పట్లు చరిచి ''ఏయ్'', అంటూ కేకేసింది.

మరు క్షణంలో అక్కడ యిద్దరు స్త్రీలు ప్రత్యక్ష మయ్యారు. కొండరాణి వాళ్లతో తమ భాషలో ఏదోచెప్పింది. వారు తలూపి వెళ్లి పొయ్యారు.

అ తరువాత మళ్ళీ నవ్వు మొహంతో శాస్త్రి, వర్మలవైపు తిరిగి ''ఇవాల్టికి నాలుగు రోజుల తరువాత పౌర్ణమినాడు మా కొండదేవత కపాలేశ్వరి పూజ జరుగుతుంది. జాతర మహా వైభవంగా ఉంటుంది. మీరూ చూస్తారా'' అంది కొండ రాణి.

క్షణంపాటు వర్మ, శాస్త్రి ఒకరి మొహాలొకరు చూసు కొన్నారు.

కొండ రాణి చెప్పిందానికి అంగీకరించమని శాస్త్రి కనుసైగ చెయ్యగానే ''చాలా సంతోషం. చూస్తాం. కాని, నాలుగు

రోజులకు సరిపడా ఆహారపధార్థాలు తెచ్చుకోలేదు. పైగా మాతో వచ్చిన గాడిదలు, గైడ్సుగా వచ్చిన కొండవాళ్ళు, రెండు రోజులకోసమే అని తీసుకొచ్చాం'' అని చెప్పాడు వర్మ.

''తిండి గురించి ఆలోచించకండి. మీరు మా అతిధులు. ఇహ, జాతర అయిపోయేక, మేమే మాగాడిదల్ని, మా మనుషుల్ని యిచ్చి పంపించుతాం. మీరు ఆ కొండ వాళ్లను వెనక్కి పంపేయండి,'' చెప్పింది కొండ రాణి.

''అలాగే కానివ్వండి'' అన్నాడు వర్మ.

ఇందాక రాణి పిలవగానే వచ్చి, ఆజ్ఞలందుకుని వెళ్లిన స్త్రీలు మళ్లీ అవుపించారు. వాళ్ళు కనిపించగానే ''మీ కోసం అన్ని యేర్పాట్లు జరిగాయి. మీరు పోయి విశ్రాంతి తీసుకోండి. ఉదయాన్నే గాడిదల్ని, కొండవాళ్లను పంపెయ్యండి'' చెప్పింది రాణి.

తలూపిలేచి, ఆ స్త్రీలను అనుసరించారు శాస్త్రి, వర్మ.

5

శాస్త్రికీ, వర్మకీ వేర్వేరు యిళ్ళు యివ్వబడ్డాయి. వారితో పాటుగ వచ్చిన గైడ్సుకు ఒక యిల్లు యివ్వబడింది.

ప్రతీ యింటిలోనూ, వెదురు బొంగులు వరుసగా పేర్చి తయారు చేసిన ఒక మంచం, మూడు నాలుగు పీటలు అమర్చబడి ఉన్నాయి.

పడుకుంటే మెత్తగా ఉండేందుకు, ఒత్తుగా గడ్డి, దాని పైన ఎలుగు చర్మం పరచ బడింది.

తమతో పాటుగ తెచ్చిన రగ్గులు, దుప్పట్లు ఆ మంచం మీద పరిచాడు వర్మ. బాగానే వుందనిపించింది కాసేపు. కాని, సుఖంలేదు.

గోరువెచ్చని నీళ్లల్లో స్నానం చేసాక, కొండరాణి పంపిన ఉడుకుడుకు వెదురు బియ్యపు అన్నం, లేడి మాంసంకూరతో తిన్నాక, అతనికి సుఖంగానిద్ర పట్టి ఉండాల్సిందే. ఎందుకో నిద్ర అతడ్ని వెలివేసినట్టుగా, కళ్లు బరువెక్కి మగతగా వుంటుందిగాని, నిద్ర రావడంలేదు.

రాత్రి పది గంటలు కావస్తున్నా, మంచంమీద అటూ యిటూ దొర్లుతూనే వున్నాడు వర్మ.

పది నిముషాలు గడిచాయి. తలుపు కిర్రుమన్న చప్పుడయ్యింది. వర్మ తలుపు వైపు చూసాడు.

పద్దెనిమిదీ యిరవై యేళ్లున్న ఒక స్త్రీ లోనికి రావడం గదిలో ఓ మూలగా వెలుగుతున్న కాగడా కాంతిలో కనిపించింది.

ఆమె చేతిలో చిన్న మట్టిపాత్ర ఉంది. ఆమెను చూడగానే లేచి కూర్చున్నాడు వర్మ.

ఆమె కురుల్ని నున్నగా దువ్వుకుని ముడిచుట్టింది. తిన్నగా నెత్తిమీదున్న ఆ ముడి, మునికన్యను తలపింప జేస్తోంది. గుండ్రంగా బలిష్టంగా యెదిగి కండల్లా అవుపించే ఆమె రొమ్ములు, ఏ ఆచ్ఛాదనా లేకుండా బరువుగా వూగాయి, ఆమె కదలి వస్తుంటే నడుం భాగాన్ని మాత్రం మూరెడు పొడ్డలీలగా మాత్రం కప్పుతోంది.

ఏ అనుభవం కోసమయితే, యింత దూరమొచ్చాడో తను, అది క్షణాల్లో లభ్యం కాబోతోంది. వర్మ గుండెల్లో ఆవేశం పొంగులు వారింది.

"నిద్ర రావడంలేదు కదూ?" అందామె లోనికి వస్తూ. ఆమె పెదాలమీద లేత వెన్నెల్ని పోలిన నవ్వుంది. తన చేతిలోని మట్టి పాత్ర ఒక వెదురు పీటమీద ఉంచింది.

"అవును, నీకెలా తెలుసు?" అన్నాడు వర్మ, తనకూడా

నవ్వుతూ.

"మాకు తెలుసు. మీరు నాగరికులు......నడక అలవాటు బహుతక్కువ మీకు......మీ పట్నవాసులు యింత దూరం వస్తే బడలికవల్ల నిద్రరాదు." అందామె వర్మకు చేరువగా వస్తూ.

అతని నరాల్లో రక్తం నయాగరా జలపాతంలా ఉరకలు దీస్తోంది.

"ఒహో, అలాగా?" అన్నాడు మత్తుగా.

"అంతేగాదు. మీరు వస్తున్నట్టు కూడా మాకు తెలుసు" అందామె.

అతని మత్తు వదలి పోయింది. "మేం వస్తున్నట్టు తెలుసా? అదెలా?" అడిగాడు ఆశ్చర్యంగా.

"మీరు బాగా అలసిపోయి ఉన్నారు. విశ్రాంతి తీసుకోండి ముందు" అంటూ అతడ్ని మంచంమీద పడుకోబెట్టింది. ఒంటి మీదున్న బట్టలన్నింటినీ తీసేసి, పొందికగా ఓ మూలన బెట్టింది.!

అతన్ని బోర్లగిలా పరుండబెట్టి, మట్టిపాత్రలో తనతో పాటుగ తెచ్చిన నూనె అతని ఒంటికి రాసింది.

ఆ తరువాత ఒంటిమీదున్న ఒక్కోకండను మునివేళ్లతో నొక్కి వదులుతూ, అరచేతితో రుద్దుతూ, వేళ్లతో సుతారంగా రాస్తూ మర్దనా చెయ్య సాగింది ఆమె.

నరనరంలో పేరుకుపోయిన టెన్షన్ మెల్లగా మెత్తబడి చర్మ రంధ్రాల్లోంచి వెలికి వస్తున్నట్టుగా అనిపిస్తోంది వర్మకు.

తన ఒంటిని మాసేజ్ చేసి నిద్ర పుచ్చడానికి వచ్చిందామె అని గ్రహించాడు వర్మ.

అయినా, ఆమెను అనుభవించాలని కోరిగ్గా ఉంది వర్మకు.

ఆమె తనను నిద్రపుచ్చి చల్లగా వెళ్ళిపోతే, తన కోరిక
ిరే దెలా?

లమెను మాటల్లోకి దించడానికి నిశ్చయించుకున్నాడు వర్మ.

"నువ్వు నాకు ఎంతో సేవ చేస్తున్నావు......నిన్ను జన్మ
న్మలకు మర్చిపోలేను.......ఇంతకీ నీపేరేమిటి?" మెల్లగా
ంభాషణ మొదలు పెట్టాడు వర్మ.

"మీరు విశ్రాంతి తీసుకోవాలి. మాట్లాడ కూడదు."
ుసగుస లాడుతున్నట్టుగా అందామె. గట్టిగా మాట్లాడితే,
న నిద్ర చెడుతుందనే ఆమె భయంకాబోలు,.

"ఫరవాలేదు ఇప్పుడు నేను తీసుకొంటున్నది విశ్రాంతేలే
ప్పు. నీపేరేమిటి?" అడిగాడు వర్మ.

"రాగిణి" చెప్పిందామె.

"అదేమిటి? మీ కొండవాళ్లకు విచిత్రమైన పేర్లేవో
ంటాయనుకున్నాను."

"లేదు. మేం మాట్లాడేది సంస్కృతం......మీ పేర్ల
న్నా అందమైన పేర్లుంటాయి మాకు".

రెండు నిముషాలు మౌనంగా సాగాయి.

అతడి ఆలోచనలు మళ్ళా ఆమెను అనుభవించడం వైపుకు
ుళ్లాయి.

"నేనిలా నగ్నంగా వున్నానుగదా. నీకేం అనిపించడం
దా?" అన్నాడు వర్మ.

"మాకేం అనిపించదు. మీరు వెల్లకిలా తిరిగినా" జవా
చ్చిందామె.

ఇప్పుడు రాగిణి, తన బలమంతా ప్రయోగించి అతని
ుంమీద మర్దనా చేస్తోంది. అప్పుడప్పుడు ఆమె చేతులు
రలకు తగిలి, పులకింతగా గూడా ఉందతడికి.

1

"యేం? మీరు ఆడ వాళ్ళు కారా? మీలో స్త్రీత్వ లేదా?" వర్మ సూటిగా అడిగేసాడు. యింకా దాపరి మెందుకని.

"మాలో స్త్రీత్వం లేకపోతే, పిల్లల్నెలా కంటున్నాం తల్లులమెలా అవుతున్నాం?" అంటూ అతడ్ని ఆమె వె కిలా తిప్పింది. అతడి గుండెల మీద, పొట్టమీద నూ రాసి, మర్దనా మొదలు పెట్టింది.

"మరి?...........నా అనుమానం తీరలేదు" అన్నాడ వర్మ, రెండు నిముషాలు ఆమె పనికి అడ్డంరాకుండా మౌన వహించి.

"పిల్లల కోసమే మేం మగాడ్ని దగ్గరకు రానిస్తాం మిగతా సమయాల్లో మా కోర్కెలు తీర్చుకోవడానికి స్త్రీల ఉపయోగించుకుంటాం," చెప్పిందామె.

ఒరి దేవుడా, వీరందరూ లెస్బియన్సా? మగాడ్ని బ్రీడిం బుల్ లా వాడు కోవడం వీళ్ళ ఆచారమా?......వర్మ అవాక్కయి పోయాడు.

"మరి మగాళ్ళ కోరికల మాటేమిటి?" రెండు నిముషా తరువాత అడిగాడు వర్మ.

"అంతే, పిల్లలకోసం యే ఆడదో పిలిచేంతవరకూ ఆగ ల్సిందే".

"ఆగలేక, అతడు బలవంతం చేస్తే?"

"అతడు ప్రాణాలు వదులు కోవాల్సి వస్తుంది."

"అంటే?"

"ఆ ఆడదే తన వద్దనున్న చక్రాయుధంతో ఆ మగాడ్ని వధించవచ్చు. లేదా రాణికి ఫిర్యాదు చేస్తే, ఆ పని, రాణి చేయిస్తుంది తలార్లను పిలిచి".

భయంతో వర్మ గుండెలు బిగ బట్టు కున్నాయి.

ఆ క్షణం వరకూ అతనిలో పడగలెత్తి బుస కొడ్తున్న
రిక చప్పున తగ్గి పోయింది.

కాని, పొట్టమీద, తొడలమీద తమాషాగా కదుల్తున్న
మె చేతి వేళ్లు, అతడి మగతనాన్ని మళ్లా రెచ్చగొట్టాయి.
గిణి అతడి పాదాలు వత్తడం కూడా పూర్తి చేసింది.
త్తుగా కళ్లు మూసుకున్న అతన్ని చూసి, అతడికి నిద్ర
ట్టేసిందను కుందామె.

చప్పుడు చెయ్యకుండా వెనుదిరిగింది. మెల్లగా అడుగు
సుకుంటూ ద్వారంవద్దకు వచ్చింది.

ఆమె గుమ్మందాటితే, ఒక బంగారు అవకాశం చెయి జారి
తుందనుకున్నాడు.

ఒక్క ఉదటున లేచి, ఆమెను తన చేతులతో బలంగా
ట్టేసి, ఆమెను తన వైపుకు త్రిప్పుకున్నాడు.

రాగిణి అతడి వైపుకు తిరుగుతూనే, కుడి చెయ్యి గోడీగా
ట్టి, అతడి మెడనరాల మీద గట్టిగా కొట్టింది.

వెంటనే అతడు స్పృహ కోల్పోయాడు.

నేలమీద కుప్పగా కూలిన వర్మను అవలీలగా యెత్తి,
ంచం మీద పడేసి, తలుపు దగ్గరగా చేరవేసి వెళ్లి
యింది రాగిణి.

ఉదయం తొమ్మిదయాకగాని వర్మకు మెలకువ రాలేదు.

ఒళ్లంతా పువ్వులా తేలిగ్గా, మనస్సంతా గాలిలో ఎగురు
న్న పక్షిలా హుషారుగా ఉంది.

వర్మ లేచి మంచంమీద కూర్చునేసరికి, రాత్రి తనకు
ర్యలు చేసిన అమ్మాయే యెదురుగా వచ్చి నవ్వుతూ నిలు

చుంది.

ఆమె ఉదయం యెప్పుడు లేచిందో, కాల కృత్యాలు దీర్చు కుని యెప్పుడు ముస్తాబయిందో యేమో, అప్పుడే కడిగిన ముత్యంలా మెరిసి పోతోంది.

"చాలా ప్రొద్దెక్కిపోయింది. లేవండి. రాణిగారు మీ కోసం యెదురు చూస్తున్నారు......నిన్న మీతో వచ్చిన కొండవాళ్లు యీపాటికి ఒక కొండ దిగిపోయి ఉంటారు" అందామె నవ్వుతూ.

అంటే, గైడ్సు, గాడిదలు వెళ్లిపోయాయి. మనస్సులో నోట్ చేసుకొన్నాడు వర్మ.

రాత్రి జరిగిన సంఘటన గుర్తు కొచ్చింది. ఆమె మొహం లోకి చూసాడు. అక్కడ యెలాంటి భావమూ లేదు.

వర్మ మంచం దిగాడు. కాల కృత్యాలు తీర్చుకున్నాడు. కొన్ని పళ్లు, వెదురు బియ్యంతో చేసిన యేదో వంటకం ఉంచిన పళ్లెం అందించింది రాగిణి. తిని, మంచి నీళ్లు త్రాగాడు తృప్తిగా.

"రాత్రి నేను చేసిన పనికి నాకు చాలా విచారంగా ఉంది" అన్నాడు వర్మ. రాత్రి పోగొట్టుకున్న తన మంచితనాన్ని రాబట్టుకోవాలని అతని ఆలోచన.

"మీరు మా అతిథులు. మా ఆచార వ్యవహారాలు. అలవాట్లు నమ్మకాలు మీకు తెలియవు. అందుకే అంతటి తో వదిలేసాను మిమ్మల్ని. అదే, యీ గూడెంలోని యింకో మగాడలాచేస్తే, ఆ క్షణంలోనే వాడి తల నరికేదాన్ని" అంది రాగిణి.

చావు వెంట్రుకవాసిలో తప్పినందుకు, వర్మ గుండెలు జలదరించాయి.

రాగిణి ముందు త్రోవదీయగా, ఆమెను అనుసరించాడు వర్మ.

వర్మను కొండ రాణివద్ద వదిలి, రాగిణి శెలవు తీసుకుని వెళ్లి పోయింది

అంతకు ముందు అయిదు నిముషాల క్రితం రప్పించబడ్డ శాస్త్రి, వెదురు పీటమీద కూర్చుని ఉన్నాడు, రాణి కెదురుగా.

"మీ రెంత మంది అన్నదమ్ములు?" కుశల ప్రశ్నలు వేయ సాగింది రాణి, వర్మకూడా ఓ వెదురు పీటమీద కూర్చోగానే.

"మానాన్న గారికి నేనొక్కడ్నే సంతానం"

"మరి, మీనాన్న గారి కెంతమంది అన్నదమ్ములు?"

"మా తాతగారికి ఆయనొక్కరే సంతానం"

"మీది క్షత్రియ వంశం కదూ?"

"అవును"

"సూర్యవంశమా? చంద్ర వంశమా?"

"సూర్యవంశం"!

ఈ వివరాలన్నీ యీావిడ కెందుకు? అనుకున్నాడు వర్మ.

కొండ రాణి కళ్లల్లో ఎందుకో తృప్తి, ఆమె మొహంలో ఏదో ఆనందం.

ఆ తరువాత, అవే ప్రశ్నలు శాస్త్రిని కూడా అడిగింది. కాని, రెండు ప్రశ్నలు తరువాత మరి, అతని మీద ఆసక్తి చూప లేదు.

అదే సమయంలో యిద్దరు అమ్మాయిలు అక్కడకు వచ్చారు. వారు కూడా రాణి లానే అలంకరించుకున్నారు.

"నా కుమార్తెలు వీరు. దీని పేరు వినతి. నా తర్వాత యీ గూడేనికి రాణి అవుతుంది. దీని పేరు సుదతి. యే కారణంవల్లనైనా వేమిద రం చనిపోతే, సుదతి రాణి అవు

E

తుంది'' అంటూ ఆ అమ్మాయిల్ని పరిచయం చేసింది రాణి

ఆ అమ్మాయిలిద్దరూ చిరు నవ్వునవ్వి నమస్కారం చేసారు వర్మకు ముందుగా, తరువాత శాస్త్రికి.

ప్రతి నమస్కారం చేస్తూ ''మిమ్మల్ని కలుసు కోవడం మాకు చాలా సంతోషంగా ఉంది'' అన్నాడు వర్మ.

''వర్మ గారూ. మీరు ఈ వూరిలో ఉన్నంత కాలం వినతి మిమ్మల్ని అంటి పెట్టుకుని మీ సదుపాయాన్ని చూస్తుంది.'' అని శాస్త్రి వైపు తిరిగి'' శాస్త్రిగారూ. మీతో సుదతి ఉంటుంది. మీ సదుపాయాల్ని చూస్తుంది'' అని రాణి అనగానే, తమ స్నేహితురాళ్ల వైపు చూసుకున్నారు ఒక్కసారి, శాస్త్రి, వర్మ.

రాత్రి తమ గుడిసెల్లోకి పంప బడిన స్త్రీలకన్నా రెండింతలు అందంగా, వాంఛనీయంగా ఆ అమ్మాయిలు కనిపించగానే, వారి నరనరంలోనూ కోరిక భగ్గున మండింది.

కాని, సంతాన ప్రాప్తికోసం మాత్రమే ఆ స్త్రీలు పురుషుల్ని చేరనిస్తారన్న విషయం గుర్తుకు రాగానే, వారి మనస్సులు నిరాశతో ఉస్సూరన్నాయి.

వినతి వర్మకు చేరువగా, సుదతి శాస్త్రికి చేరువగా వచ్చి నిలుచున్నారు.

శాస్త్రి, వర్మ చూపులు ముందుగా వారి మొలల్నున్న చక్రాయుధాల మీద పడ్డాయి.

తెలివి తక్కువగా రాత్రిలా సాహసం చేస్తే, తమతలలు తమవి కావని హెచ్చరిస్తున్నట్టుగా ఉన్నాయి అవి.

''మన ప్రాంతపు వింతలన్నీ మన అతిథులకు చూపండి'', రాణి చెప్పింది, తన కూతుళ్లతో.

వినతి, సుదతి ముందు నడవగా, వారిని అనుసరించారు,

ర్మ శాస్త్రి.

7

శాస్త్రి 'రత్నకొండ'కు సగం బలవంతంగానే వచ్చాడు.
తీరా వచ్చాక, విచారించవలసిన పని లేదనుకున్నాడు, అర్ధనగ్నంగా
ఉన్న ఆడవాళ్ల రాజ్యం చూసి.

అది ఆడ వాళ్ల రాజ్యమైనప్పటికీ మొదట అనుకొన్నంత
సులువుకాదు స్త్రీలను పొందడం అనుకున్నాడు శాస్త్రి.

ఆ సంగతి తలుచు కుంటుంటే గుండెలో పుండులా సల్పు
తోంది. అతడికి.

దీనికి తోడు వర్మ రాజ వంశానికి చెందిన వాడని తెలియ
గానే, రాణి అతని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకో నారంభించింది.

ఏం మాట్లాడినా అతని వైపే చూసి మాట్లాడుతుంది.
అతనికి తోడుగా యువరాణి వినతినే నియమించింది.

ఎర్రగా, బుర్రగా కనిపిస్తూ, ఒడ్డూ, పొడుగూ వుండడం
తక్కువటే వర్మకున్న అర్హత. చదువులో శుంఠ. దశలవారీగా
చదివి బి. ఏ. పూర్తి చెయ్యలేక పోయాడు. పాత రోజుల్లో
వర్మ తాత కొంత ఆస్తి సంపాయించాడు. పిసనారి తండ్రి
దానికి మరికొంత సంపాదన చేర్చి ఆస్తి పెద్దది చేసాడు.

పంచుకోవడానికీ, తెంచుకోవడానికీ, తోబుట్టువు లెవరూ
లేక పోవడంవల్ల, ఆ ఆస్తి వర్మ కొక్కడికి యెక్కువై
పోయింది. నిర్లక్ష్యంగా ఖర్చు చేస్తున్నాడు.

ఎందుకూ కొరగాని వాడికి అంత ప్రాముఖ్యత కొండరాణి
ఇస్తుంటే శాస్త్రికి ఒంటికి కారం రాసుకున్నట్టుగా ఉంది.

సుదతి వెంట వెళ్తున్నా, తనపట్ల రాణి చూపిన అలక్ష్యం,
మర్యాద గురించే ఆలోచిస్తున్నాడు శాస్త్రి.

"ఈ పనస చెట్టు పళ్ల తొనలు తేనెకన్నా తియ్యగా

వుంటాయి.'' సుదతి అన్న మాటలవల్ల అతని ఆలోచన కంఠ రాయం కలిగింది. దృష్టి! ఆమె చెప్పిన అంశం మీదకు మళ్లింది.!

''అలాగా?'' అంటూ ఆ చెట్టువైపు పరీక్షగా చూసాడు శాస్త్రి.

కొండల్లో అడవుల మధ్య ఉండే వాళ్లకు, చెట్లూ చేమల గురించి తప్ప చెప్పుకోవడానికే ముంటాయ్? అనుకున్నాడు.

సుదతి చెట్టు మొదలు దగ్గరకు పోయి, చెట్టు కొమ్మల్లోకి పరీక్షగా చూడసాగింది.

''యేమిటలా చూస్తున్నావు?'' అడిగాడు శాస్త్రి.

''ఇది పళ్లకాలం ఒకటైన మిగిలి ఉందేమోనని చూస్తున్నాను'' అంది సుదతి, యింకా చెట్టు కొమ్మల్లోకి చూసి పరీక్షిస్తూనే.

రెండు నిముషాల తరువాత, ఆమెకు ఎక్కడో పండు అగపడి నట్టుంది. కోతిలా చరచరా చెట్టు చివరకు ప్రాకింది. అయిదు నిముషాల్లో పండుతో దిగువకు వచ్చింది.

తన వద్దనున్న చక్రాయుధంతో కోసి, నాలుగు తొనలు శాస్త్రికి యిచ్చి, తనో నాలుగు తొనలు తీసుకుని తిన్నది.

తొనలు కొబ్బరి ముక్కల్లా దళ సరిగా ఉండడమే గాకుండా పళ్లక్రింద నలిగినప్పుడు తేనె మాధుర్యాన్ని మరిపించే రసా లూరాయి.

నాలుగు తొనలతోనే శాస్త్రి మొహం మొత్తింది.

చేతుల కంటిన రసాన్ని కడుక్కోవడానికి దగ్గరలో ఉన్న యేటికి తీసుకెళ్లింది సుదతి.

''ఇలా చూడండి''. అంటూ ఓ రాతిని చూపి ''యిక్కడే మొదలయింది యీ యేరు. అన్ని వేళల్లోనూ నీళ్ల ఊర

కాయి యిక్కడ''. చెప్పింది సుదతి.

ఆమె మాటలు అతని మనస్సు కెక్కడం లేదు. అతని ఆలోచనలు ఎక్కడో పరిభ్రమిస్తున్నాయి.

అతడు ఆమెను పరిశీలించ సాగాడు నిశితంగా.

వినతికీ, యీమెకీ యెంత తేడా? వినతి యెర్రగా, బ్థాలంగా గుండ్రని అవయవాలతో ఉంటే, సుదతి పచ్చగా, న్నగా, సున్నితంగా వుంటుంది. వినతి కళ్లు చిన్నవైనా పాల్లా కాంతివంతంగా ఉంటాయి. సుదతి కళ్లు పెద్దవి. ర్ధనిమీలితాలయి, ఏవో కలల్లో తేలిపోతున్నట్టుగా ఉంటాయి.

ఒకే రక్తం పంచుకుని పుట్టిన వాళ్లల్లో యెంత తేడా?

తన సందేహాన్ని సుదతి ముందుంచాడు శాస్త్రి.

సుదతి లీలగా నవ్వి ''మీలా యిక్కడి స్త్రీలకు ఒకే రుషుడివల్ల పిల్లలు కనాలన్న నియమంలేదు. నేను, వినతి, ా అమ్మకు యిద్దరు వేర్వేరు పురుషులవల్ల కలిగిన సంతా ం'' అని వివరించింది.

కొండరాణి ప్రస్తావన రాగానే, మళ్లీ, ఆమె తనపట్ల ాపుతున్న అమర్యాద, అశ్రద్ధ గుర్తుకు వచ్చింది. అతడి ండెల్లో మంట మొదలయ్యింది.

ఇంతసేపూ తను వర్మ గురించి చెడ్డగా అనుకున్నాడు ని, నిజానికి, తను వర్మను ద్వేషించేలా చేసింది ఆమె.

ఆ ఆలోచన రాగానే, కొండ రాణి మీద కసి, కోపం కలి యి, పట్టరానంతగా.

కాని తనేం చెయ్యగలడు, లోలోన మండుకుపోయి చావడం ప్ప?........శాస్త్రి తీవ్రంగా ఆలోచించాడు.

తనూ వినతి చనిపోతే, సుదతి రాణి అవుతుంది యీా ాడేనికి అన్న కొండరాణి మాటలు స్ఫురణకు వచ్చాయి.

తనకు తెలీకుండానే, ఆ మాట

శాస్త్రికి.

అవును.........కొండరాణి, వి

కొల్పి వదిలేస్తే......తన కసి తీరు

అలక్ష్యానికి బదులు లభించినట్టవుతుంది. తన కడుపుమంట చల్లారుతుంది.

కాని?......అతడ్ని ఒక్కసారిగా నిరాశ అలముకుంది, సుదతి ఆలోచనా సరళి యెలాగుందో?

సుదతిని కదిలించి చూద్దామనుకున్నాడు శాస్త్రి.

"మీ అమ్మ తరువాత వినతి కొండరాణి అవుతుంది కదూ?" అన్నాడు శాస్త్రి, యథాలాపంగా అడుగుతున్నట్టు.

"అవును" జవాబిచ్చింది సుదతి.

"నీకు రాణి కావాలన్న కోర్కెలేదా?"

"యెందుకు లేదు. కాని, మొదటి కూతురు రాణి కావడం యీ గూడెం ఆచారం".

"ఆచారం మాటలావుంచు. విధి వశాత్తు లేదా ప్రమాద వశాత్తు, రాణి, వినతి చనిపోతారనుకో. నువే అయిపోతావుగా రాణి?"

"అనుకోవడం యేమైనా అనుకోవచ్చు. ఎన్నైనా అనుకోవచ్చు. కాని, తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ అది."

"ఆనవాయితీల మాటుంచి, నాకో విషయం సూటిగా చెప్పు. సుదతీ.......నీకు యీ గూడేనికి రాణిగావాలన్న కోర్కె ఉందా, లేదా?

సుదతి వెంటనే జవాబీయలేదు. దీర్ఘాలోచనలో పడి పోయి, రెండు నిముషాలుండి అంది." కోర్కె ఉంది. ఇంతకూ యీలా ఎందు కడుగుతున్నావో తెలుసుకోవచ్చునా?"

ష్ట యీ గూడేనికి రాణిని చెయ్యాలని ఉంది నాకు.''

ఆ మాటలంటున్నప్పుడు శాస్త్రి కళ్లల్లో తొణికిన కాఠిన్యం క్రూరత చూసి బెదిరింది సుదతి ఒక్క క్షణం.

అయితే, యేం చెయ్యాలను కుంటున్నారు?'' బెదురుగానే అడిగింది!

"ఆ విషయం తరువాత చెప్తాను. ముందు నాకు కొంచెం ...ట్టా కావాలి......సాధారణంగా యిక్కడ చావులు యెలా ...విస్తుంటాయి?''

అంటే?''

"కొండల మీంచి దూకి పడటమో, జంతువుల వాత ...మో, విషసర్పాలకాటు దినడమో మొదలైన ప్రమా...కు గురై మనుషులు చని పోతుంటారా?''

నా ఊహ తెలిసిందగ్గరనుండి, కొండల మీంచి పడి ... వారి గురించి వినలేదు. ఇహ, పాములుగాని, జంతు...ని, యీ గూడేనికి మైలులోపు ఆవరణలోకి రాలేవు.''

మరి, యిక్కడ సహజంగా గాక, మరే విధంగా మను...లు చనిపోరా?''

"యెందుకు చనిపోరు?......చనిపోతారు. నీతి దప్పిన వాళ్లు శిరచ్ఛేదన పొందుతారు''.

"యేమిటానీతి?......ఆ శిక్ష యెవరు వెయ్యొచ్చు?

ఈ రాజ్యంలో స్త్రీ తన లైంగిక వాంఛల్ని స్త్రీ ద్వారానే తీర్చుకోవాలి. పరమ పవిత్రమైన సృష్టి కార్యానికి ఉపయోగించాల్సిన పురుషుడ్ని క్షుద్రమైన లైంగిక తృప్తి కోసం ఉపయోగించినట్టు యే స్త్రీ గురించైనా తెలిస్తే, ఆమెకు శిరచ్ఛేదనే శిక్ష''

"ఒక స్త్రీ ఒక పురుషుడితో కలిసి ఉందనుకో. ఆ వుండడం, సంతాన ప్రాప్తికోసమో, వాంఛ తీర్చుకోవడం క మో అని ఎలా తెలుస్తుంది?"

"సంతానం కోసం పురుషుడి పొందు కావాలనే స్త్రీ ర అనుమతి పొందాలి మొదట. ఆ మీదట, ఆమె అనుమ చిన మగవాడ్ని, ఆమె నిర్ణయించిన రోజున, యిద్దరాడవా సమక్షంలో, ఆమెతో సంగమింప జేస్తారు. సాధారణంగా కా తృప్తికి జరిగే తంతు వాళ్ల మధ్య ఉండదు."

"ఈ నీతిని పాటించనివారికి శిక్ష యెవరైనా వేయొచ్చా

"సాధారణంగా తన కామతృప్తికి పురుషుడ్ని చేరవిం కూడదు స్త్రీ. ఎవడైనా దుస్సాహసం చేస్తే, వాడ్ని ఆ (చంపితే, ఆ స్త్రీకి శిక్షలేదు. అంతేగాదు. ఏ స్త్రీయై పురుషుడ్ని రహస్యంగా చేరదీసిందని యింకో స్త్రీ ఫిర్యా చేస్తే, ఆ యిద్దరి తలకాయల్ని రాణి కొట్టిం చెయ్యవచ ఒకరి కన్నా, ఎక్కువ సాక్షులు ఉంటే, వారిలో యే ఒ రయినా ఆ నీతి దప్పిన స్త్రీకి శిరచ్ఛేదన శిక్ష వెయ్యొచ్చు"

"నువ్వు అలాంటి అన్యాయం కళ్లారా జూసేవనుకో. ను ఆ నేరస్తుల తలకాయలు కొట్టెయ్య వచ్చునా?"

"నేను రాణి తరువాత రాణి లాంటిదాన్ని. కాబట్టి నే శిక్షవేస్తే, యెదిరించే వారుండరు......కాని, నేనేదైనా అ యం జరగడం చూడ్డం తటస్థిస్తే, రాణికి ఫిర్యాదు చెయ్యా శిక్ష పడేలా చూడాలి. నా అంతట నేను శిక్ష విధించరా మామ్మూలుగా."!

"సరే. అలాంటి అవకాశం కోసం యెదురు చూ కనిపించవచ్చు."

"అలాగే." సుదతి తన అంగీకారం తెలియజేసిం

'డెనికి తిరుగు ముఖం పట్టారు.

ఊరు మాటు మణిగింది.

అంతులేని ఆలోచనలతో అశాంతిగా ప్రక్కమీద దొర్లుతూ, ॰రి తన చేతి గడియారం చూసుకున్నాడు శాస్త్రి. రాత్రి న్నర కావడానికి యింకా పది నిముషాలుంది.

ఏవేవో ఆలోచనా తరంగాల మీాద ఊగిసలాడుతున్నాడు. స్త్రి. ఆ ఆలోచనలకు కేంద్రం ఒకే ఒక్కరు. ఆమెకొండ ి.

వర్మ పట్ల ఆమె చూపుతున్న ప్రత్యేక అభిమానానికీ, తన , ఆమె కున్న అలక్ష్య వైఖరికీ ఆమెకు శాస్తి జరగాలి.

శాస్త్రి మంచం మీాంచి ఒక్క ఉదుటున లేచాడు. అటూ టూ గదిలోపచార్లు చెయ్యసాగాడు.

ఆ సమయంలో కొండరాణి యేం చేస్తూంటుందో?...... టనే పోయి ఆమె యేం చేస్తోందో రహస్యంగా చూసి రావా ఏంచింది అతడికి.

మెల్లగా చప్పుడు చెయ్యకుండా గుడిసె బయటికివచ్చాడు. టి నీడల్ని ఆశ్రయించి, మెల్లగా కొండరాణి గుడిసెవద్దకు ్చాడు. గుడిసె తలుపు మూసి ఉంది. అంచేత లోపల వరున్నారో తెలుసుకోవడం కష్టంగా ఉంది. కాని, లోపల ుచి అస్పష్టంగా చిన్న మూల్గులు, మధ్య మధ్య నిట్టూ ులు, అప్పుడప్పుడు బాధకు ఓర్చుకోలేక "అమ్మో. య్యో." అంటున్న రొప్పులు వినవస్తున్నాయి చిన్నగా.

లోపల రాణిగాక యింకో వ్యక్తి ఉంది. వాళ్లు యెవర ా, వాళ్లు మధుర బాధా వృతమైన కామకేళిలో ఉన్నారని ుసుకున్నాడు శాస్త్రి.

వారెవరో చూసి తెలుసుకోవాలన్న కుతూహలం కలిగింది అతడికి. నేల మీద చెయ్యి ఆడించగా, చిన్నకర్రవుల్ల దొరికింది. దాని సాయంతో గుడిసె గోడ మట్టి పెళ్లల్ని పెకలించసాగాడు. అయిదు నిముషాల్లో చిన్న కన్నం యేర్పడి, వెదురు బొంగుల మధ్య కాళీ స్థలం ద్వారా లోనగది, అక్కడి మనుషులు కనిపించసాగారు అతడికి.

లోన యిద్దరు స్త్రీలున్నారు. ఒకరి కౌగిల్లో ఒకరు నలిగిపోతున్నారు. అందులో ఒకామె కొండరాణి అని గుర్తుపట్టాడు. రెండో ఆమె—జాగ్రత్తగా పరిశీలించగా—కృష్ణకుంతల అనే స్త్రీ అని తెలుసు కున్నాడు.

రత్తకొండలో రాణి కూతుళ్ల తర్వాత అందంలో కృష్ణకుంతలకు దీటైన స్త్రీ లేదు.

ఆమెకు ముప్పయి యేళ్లుంటాయి. బిగువైన వక్షాలు. ఏపుగా పొడవుగా యెదిగిన తొడలు. సాధారణంగా పురుషుడు కలలు కనే అందాలన్నీ ఆమెలో ఉన్నాయి.

కొండరాణిలో మగలక్షణాలు యెక్కువగా ఉన్నాయి. ఆమె కృష్ణ కుంతల్ని యెన్నుకోవడం లోని రహస్యం బోధపడి నట్లయింది శాస్త్రికి.

వాళ్లిద్దరి కామకేళి, జుగుప్సాకరంగా, రోతగా ఉంది.

ఆ లెస్బియన్స్‌ని చూసి మనస్సునిండా వెగటు నింపుకోవడం కన్న వెళ్లిపోవడమే మంచిదని శాస్త్రి అనుకుంటున్న సమయంలో, ఆ స్త్రీ లిద్దరూ తమ కలాపం నిలిపివేసి, మాట్లాడుకో సాగారు.

"ఈ మధ్య విశేషాలేమిటి?" అడిగింది రాణి.

కృష్ణకుంతలకు యింకా మత్తుగానే ఉంది. రెండు నిముషాలు పోయాక గాని కళ్లు విప్పలేదు. అప్పుడు మాట్లాడింది.

"శాస్త్రి, సుదతి మాట్లాడుకున్న మాటలు విన్నాను యివాళ" అంది కృష్ణకుంతల.

శాస్త్రి త్రుళ్ళి పడ్డాడు. తను సుదతితో అన్నమాటలన్నీ యీమె విన్నదా?

శాస్త్రి గుండెలు భయంతో గుబ గుబలాడి పోయాయి.

"వాళ్ళేమనుకున్నారు?"

"ఈ గూడేనికి, రాణి కమ్మని ఆశ కల్పిస్తున్నాడు శాస్త్రి"

"సుదతి యేమంటోంది?"

"తనకున్న ఆశ స్పష్టంగా చెప్పింది."

కొండరాణి రెండు క్షణాలు మవునం వహించి "అయితే, నిన్ను నాగూఢచారిణిగా నియమించి, సుదతి ప్రవర్తన గురించి తెలుసుకోమనడం మంచిదే అయ్యిందన్నమాట" అంది.

"అవును"

"అయితే, వాళ్ళ పథకంయేమిటి? ఆ సంగతి మాట్లాడేరా?"

"మీ యిద్దరి నెత్తిమీద యేదో నేరం రుద్ది, మిమ్మల్ని అంతం చెయ్యడం, వారి ఉద్దేశంలా అనిపిస్తోంది".

"ఒహో! అదా సంగతి. అయితే మన జాగ్రత్తతో మనం ఉండాలి"

"అంతే రాణీ. నా ఉద్దేశం కూడా."

"నువ్వు యింకా సుదతిని వెన్నాడ్డం మానకు. వాళ్ళ గురించి సమాచారం యింకా కావాలి. అతి మెలకువగా వాళ్ళని కనిపెట్టి తిరుగు. వినతికి యేం ప్రమాదం వాటిల్లినా నీదే బాధ్యత......ఇంక నువ్వెళ్ళవచ్చు".

కృష్ణకుంతల లేచింది. రాణికి నమస్కరించి బయటికి నడవసాగింది.

మనస్సులో ఏదో ఆలోచన వచ్చినట్టుంది. ద్వారంవద్ద ఆగ
వెనక్కు చూసింది.

"యేం? ఆగిపోయావేం? ఇంకా చెప్పాల్సిన దేమన
ఉందా?" అడిగింది కొండరాణి.

కృష్ణకుంతల వెంటనే జవాబీయలేదు. మనస్సులోనిమాట
చెప్పడానికి సందేహిస్తున్నట్టు నిలుచుండి పోయింది.

"చెప్పు. యేంకావాలో సందేహించకచెప్పు. ఇవాళ నాకు
ఎంతో తృప్తి నిచ్చావు. చాలా రోజుల తర్వాత నీతో
కూడిక, మధురంగా, మనోహరంగా, మరపురానిదిగా ఉంది'

కృష్ణ కుంతలకు ఆ మాటలు నిబ్బరం కలిగించినట్టు
న్నాయి. ఆమె అంది." నాకు మగవాడు కావాలి".

ఆమె బలహీనతను అర్థం చేసుకున్నట్టు కొండరాణి చిరు
నవ్వి" అలాగే......కాని జాగ్రత్తగా ఉండాలి. ఎవరికంటం
నాబడి అభియోగంవస్తే నీకు శిరచ్ఛేదన తప్పదు......ఎప్పటి
రంఫలోయలోకి నీ ప్రియుడ్ని తీసుకెళ్తావు కదూ." అంది.

అన్నింటికీ తలూపి, రాణివద్ద శలవు తీసుకుని వెళ్ళి
పోయింది కృష్ణకుంతల.

'రత్తకొండలో కూడా, తమకోరికలు దీర్చుకోవడానికి పుర
షుడ్నే కావాలంటున్న వాళ్ళు, అందుకు తమ ప్రాణాలు సైత
లెక్కచెయ్యని వాళ్లు ఉన్నారన్నమాట.' అనుకున్నాడు శాస్త్రి
రాణి గుడిసె వెలుపల కూచుని.

కాసేపయాక, కొండరాణి మంచం యెక్కింది. సుఖని
చేయసాగింది.

ఇహ తను అక్కడ కూచుని తెలుసుకోగలిగే విశేషా
యింకేవీ లేవని గ్రహించిన శాస్త్రి, మెల్లగాలేచి తన గు
సెకు బయలు దేరాడు.

కృష్ణకుంతల అతడి బుజాలమీద చేతులువేసి వెనక్కి
ోయగానే, వెల్లకిలా పడిపోయాడు. కృష్ణకుంతల, ఆకలి
ిన్న పులిలా, అతడిమీద ఉరికింది.

అరగంట తర్వాత తృప్తిగా ఊపిరి పీలుస్తూ లేచి కూచుంది
ృష్ణకుంతల.

కడుపులోని పేగులు గోల పెడుతూంటే, తనతోపాటుగ
చ్చిన లేడి మాంసం కొంత తన ప్రియుడికిచ్చి, తనుకొంత
సుకుని తినసాగింది ఆమె.

"ఊఁ......ఇదన్నమాట...... నీ రహస్య స్థావరం......నీ
ియుడ్ని ఇక్కడన్నమాట కలుసుకుంటున్నావు అక్రమంగా
హాలోని నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ విన్పడ్డాయి మాటలు."

కృష్ణకుంతల, ఆమె ప్రియుడు ఉలిక్కిపడి వెనక్కిచూసారు.

అంతవరకూ ఒ రాతిబండను అడ్డంగా పెట్టుకుని, కృష్ణ
ుంతల్నీ, ఆజానుబాహునీ తదేకంగా కనిపెడ్తున్న సుదతి,
ాస్త్రి వెలుపలికివచ్చి ప్రేమికుల కెదురుగా నిలుచున్నారు.

సుదతిని, శాస్త్రినీ చూడగానే, సగందిగిన ఆహారం గొంతు
ోనే నిలిచిపోయి, మరి మింగుడు ఒడలేదు, వారిద్దరికీ.

వారి ఆకలి మంత్రంవేసినట్టుగా మాయమైంది.

కొండరాణి నియమించిన తలారివచ్చి. వాళ్లిద్దరి శిరసుల్నీ,
ే చక్రాయుధంతో ఉత్తరిస్తున్నట్టు, అప్పుడే ఆజాను
హుకళ్లముందు ఓ బొమ్మ ఆడసాగింది.

కృష్ణకుంతల పరిస్థితి గూడా ఇంచుమించు అలాగేఉంది.
దతి, శాస్త్రి ముఖాల్లోకి మార్చి మార్చి చూడసాగింది.

అయితే, అయిదు నిముషాల తర్వాత, కొండరాణి తనకిచ్చిన
ోసా గుర్తుకురాగానే, ఆరాటంతో అదిరిపడుతున్న తన

గుండెల్ని నిభాయించుకుంది కృష్ణకుంతల.

అదే సమయంలో, సుదతి కొండరాణికి వ్యతిరేకంగా పని చేస్తోందన్న రహస్యం తనకు తెలుసనీ, ఆ సంగతి చెప్పి బెదిరించి తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునీ గుర్తుకు వచ్చింది.

మునుపటి ధైర్యం పుంజుకుంది కృష్ణకుంతల.

"నా రహస్యం నీ చేతిలో ఉందని మిరిసి పడబోకు సుదతీ. నువ్వూ శాస్త్రి కలసి వినతి ప్రాణాలు దీయాలని ఆశిస్తున్న సంగతి నాకు తెలుసు." అంది కృష్ణకుంతల తీవ్రస్వరంతో.

సుదతి సన్నగా నవ్వి అంది.

"ఆ సంగతి నాకు తెలుసు. అంతేగాదు. ఆ సంగతి మా అమ్మకు చెప్పినసంగతికూడా తెలుసు. మేమేం చెయబోయేదీ, యేం ఆలోచిస్తున్నదీ కూడా రహస్యంగా మా వద్ద నుంచి తెలుసుకోమని మా అమ్మ చెప్పిన సంగతికూడా తెలుసు".

"రాత్రి మా అమ్మ, నీవూ కలసినప్పుడు మాట్లాడుకొన్న మాటలు శాస్త్రి విన్నాడు, గుడిసె వెలుపల నుండి".

ఆ మాటలు సుదతి అంటూంటే గర్వంగా తలాడించాడు శాస్త్రి.

"అయితే, యిప్పుడేమంటావ్?" అంది కృష్ణకుంతల దిగులుగా. ఆమె కళ్లల్లో పరాజయంవల్ల కలిగిన నిరాశ, నిస్పృహలు స్పష్టంగా కనిపించాయి.

"నేను చెప్పినట్టు వింటావా. నీ ప్రాణాలు, అమూల్యమైన నీ ప్రియుడి ప్రాణాలు దక్కుతాయి. అంతేగాదు. ఇకముందు కూడా యీ విశృంఖల ప్రేమ వ్యవహారం కొనసాగించవచ్చు. లేదా దిక్కుమాలిన చావుచస్తావు యిక్కడే" అంటూ సుదతి తన మొలనుంచి చక్రాయుధం తీసింది.

గడగడ వణికిపోతూ కృష్ణకుంతల సుదతి కాళ్లపై బడింది.

"నువ్వేం చెయ్యమంటే అదే చేస్తాను చెప్పు" అరిచింది కృష్ణకుంతల.!

రెండు క్షణాలసేపు సుదతి కళ్లల్లో తాండవించినశౌర్యం, కర్కశత్వం యిప్పుడు మాయమయ్యాయి.

సుదతి గర్వంగా నవ్వి, చక్రాయుధాన్ని తిరిగి మొలను పెట్టుకుంది.

"మమ్మల్ని వెంటాడ్డం మానెయ్యాలి. మా ఆలోచన లేమిటో, మా పథకాలు యేమిటో కొండరాణికి చెప్పకూడదు. అంతే" అంది సుదతి.

"అంతేనా." తొలిగిన భయంవల్ల కలిగిన ఆనందంతో అంది కృష్ణకుంతల.

"అంతేగాదు. ఇంకొక్కటుంది మా పథకాలు మార్చు కున్నటు మేం యెప్పటిలా రాణికి విశ్వాస పాత్రంగా వుంటు న్నటు రాణికి తిరిగి నమ్మిక కలిగించాలి. ప్రస్తుతం మా మీద కొండ రాణి కున్న అభిప్రాయాన్ని మార్చి వేయాలి" ఆలోచన అందించాడు శాస్త్రి. అంగీకారంగా తలూపింది కృష్ణకుంతల.

10

"చెప్పు శాస్త్రీ. కొండరాణినీ ఏసతినీ తొలగించెయ్య డానికి నీ ఆలోచన లేమిటి?" అంది సుదతి.

ఏదో విశేషం చూపుతానని చెప్పి, శాస్త్రిని ఓ అడవిలోకి తీసుకుపోయి అక్కడ అడిగింది సుదతి.

శాస్త్రి ఆశ్చర్యపోయాడు రెండు రోజుల్లో సుదతిలో వచ్చిన మార్పు చూసి. ప్రతి మనిషిలోనూ అధికార దాహం ఉంది. ముఖ్యంగా అధికారం చలాయించడం అలవాటయిన

రాజవంశాల్లో. అనుకూల వాతావరణం సమకూడాలేగా ఆఖరుకు కొండ జాతిలో గూడా అది చెలరేగుతుంది.

సుదతిలో ఉన్న యీ బలహీనత ఉపయోగించుకుని, త రత్తకొండ విడిచి వెళ్లే లోపల ఒకరిద్దరు స్త్రీల దగ్గర అ భవం సంపాయించుకుని వెళ్లాలి.

"ఆలోచనలైతే బోలెడున్నాయి. కాని వాటిని నీ అందిస్తే నాకు కలిగే లాభం యేమిటి?" అన్నాడు శాస్త్రి ఆమెకళ్లల్లోకి సూటిగా చూసి నవ్వి.

శాస్త్రి తీరు సుదతిని దిగ్భ్రాంతిలో ముంచింది.

తవలో రాజ్యకాంక్ష రగిలించింది శాస్త్రి. అందుకు కా ల్సిన ఉపాయాలు చెప్తానని ముందుకు వచ్చిందాయన. సగంల వచ్చాక, ఇపుడు తన లాభాలగురించి మాట్లాడుతున్నా విచిత్రంగా.

అయినా, యేలాభంలేకుండా, యీరోజుల్లో ఒకరి కొక సాయంచేసే దెవరు?

తనలో తాను సమాధానపడి, శాస్త్రి కోరికేదో తెలుసుకు తీర్చడానికే తీర్మానించుకుంది సుదతి.

"అయితే, చెప్పు. యేంకావాలి?" అడిగిందిసుదతి. "నువ్ కావాలి" చెప్పాడు శాస్త్రి.

"నీకోరిక యెంత ప్రమాదకరమో ఆలోచించావా?"

"తలకాయలు యెగిరిపోతాయి. అవునా?......అయితే యి రాజ్యానికి రాణివి కాబోతున్నావు......ఆమాత్రంనియమోల్ల ఘనంచేస్తే నిన్ను అనేదెవరు?"

సుదతి వెంటనే జవాబియ్యలేదు. రెండుక్షణాలు మవునం ఉండిపోయింది. శాస్త్రి రెట్టించి అడిగాడు" యేమంటా చెప్పు వెంటనే"

అప్పటికి ఆమె ఓనిశ్చయాని కొచ్చినట్టుంది. "సరే! అలాగే
రిక తప్పక తీరుస్తాను." చెప్పింది సుదతి.
శాస్త్రికి సంతోషంతో గంతులు వేయాలన్పించింది.ఆవిడ
రకు జరిగి చెవిలో ఏదో చెప్పాడు.

1

కుసుమగాత్రి అడవిలో కట్టెలు కొట్టడం అరంభించింది.
ట్టిన కట్టెల్ని ఓచోట పేర్చింది. నాలుగు పొడవున్న అడ్డ
ల్ని కోసి, కట్టెల్ని కట్టడానికి సిద్ధంచేసింది.
మోపుడు కట్టెలు కొట్టడంకాగానే, కట్ట కట్టింది. చెట్టు
దలుకు దాన్ని చేరవేసి నిలబెట్టింది. ఆలాగయితే సులువుగా
రిసాయంలేకుండా మోపు తలకెత్తుకోవచ్చు.
మోపునెత్తుకుని ఊర్లోకి బయలుదేరే ముందు కాసేపు
శాంతి తీసుకోవాలనుకుంది. దగ్గర్లో ఉన్నయేటికెళ్లికాళ్లూ,
రాలూకడుక్కుంది. కడుపునిండా తియ్యనినీరు త్రాగింది.
అప్పుడే యథాలాపంగా, యేటికవతల ఉన్న చెట్లవైపు
సింది.
చెట్లమీద రాబందుల గుంపులు. ఆమెగుండెలు ఝల్లు
న్నాయి.
అంటే, అక్కడేదో కళేబరంవుండి తీరాలి. అయితే, అది
కళేబరం? మనిషిదా? జంతువుదా?
ారణంగా వన్యమృగాలు తాముచంపిన జంతువు మాంసంతప్ప
వు.
అంటే, ఏదోజంతువు యొక్క కళేబరం—మామూలు గా
చనిపోతే—అక్కడ పడి వుండాలి.
యేటినీళ్లల్లో దిగి మెల్లగా అవతలవైపుకు వెళ్లింది
ుమగాత్రి.

చెట్ల గుబుర్లలో నేలమీద అస్తవ్యస్తంగా నగ్నంగా పడి
ఉంది ఓ స్త్రీ శవం.

మొహంమీద, కడుపుమీద, తొడలమీద కండలు ఊడి
పెద్దగాయాలు, రక్కులు ఉన్నాయి.

ఎవరీస్త్రీ?

ఊపిరి బిగబట్టి గుబగుబ లాడిపోతున్న గుండెలతో, శవాని
దగ్గరగాపోయి చూసింది నిశితంగా. అప్పుడు పోల్చుకుంది, ఆచ
పోయింది యెవరో!

ఆ విషయంతెలియగానే, కుసుమగాత్రి గుండెలు బిగబట్ట
యి భయంతో.

ఆమెవినతి! ఇప్పుడున్న రాణి తర్వాత రత్నకొండకు రాణి కా
లసింది ఆమే!

ఇహ, అక్కడ ఒక్కక్షణంనిలవలేకపోయింది కుసుమగాత్రి.

తనువినతి మృతదేహాన్ని చూసినట్టుగా రాణికి చెప్పాల్సిఉంది
వినతి గూడెంలో అవుపించడంలేదనుకుంటారు గాని ఎందు
కవుపించడంలేదో యెవరికీ తెలీదు.

పరుగు పరుగున వచ్చి, మోపు నెత్తికెత్తుకుని, ఊరు
వైపుకు బయలుదేరింది తొందరగా.

కుసుమగాత్రి తెచ్చిన వార్త వింటూనే కొండరాణి కొయ్య
బారి పోయింది.

కుసుమగాత్రి చెప్పిన వార్త ప్రకారం, వినతి వన్యమృగాల
పాలబడింది.

అయితే అది నిజంగాదు. సుదతే దెబ్బతీసింది.

రత్నకొండకు రాణి గావాలన్న కోరిక సుదతిలో ఉన్నసంగతి
కృష్ణకుంతల తనకు చెప్పింది. అయితే, ఆమే చెప్పింది,
రెండు రోజుల తర్వాత. సుదతిలో మార్పువచ్చిందనీ, తనకు

వెడు తలంపులు కలిగిస్తున్నందుకు శాస్త్రికి సుదతే చీవాట్లు పెట్టిందని చెప్పింది.

కృష్ణకుంతల చెప్పిన మొదటి మాట నమ్మి నట్టుగానే, తను ఆమె చెప్పిన రెండో మాట కూడా నమ్మింది.

లేకపోయుంటే, వినతికి రక్షణ కల్పించి వుండేది.

అయినా, యింత త్వరగా, రెండు రోజుల్లో కొండదేవత ఉండగవుండగా సుదతి చేస్తుందను కోలేదు.

సుదతీ. ఎంత ఘోరాతి ఘోరమైన పని చేసావే.

కొండరాణి పట్టరాని ఆవేశంతో ఊగిపోతూ సుదతియింటికి పరిగెత్తింది.

"సుదతీ." అరిచింది కొండరాణి.

సుదతి యింట్లోనే ఉంది ఆ క్షణం. కొండరాణి ఆవేశం చూసి కాసేపు కలవర పడింది, గాని వెంటనే నిబ్బరం తెచ్చుకుంది.

"యేం?" అడిగింది సుదతి మెల్లగా.

"వినతిని చంపింది చాలక యింకా యేం అని అడుగుతున్నావు అమాయకు రాలిలా?"

సుదతి గుండె లయతప్పింది.

వినతిని తనే చంపినట్లు కొండరాణి కెలా తెలిసింది? కృష్ణకుంతల చెప్పేయలేదుగదా......లేదు......అలా జరగడానికి అవకాశంలేదు. మొదట తను శాస్త్రితో మాట్లాడిన మాటలే ఆమె యిప్పటి అనుమానంకు కారణమై యుండవచ్చు.

ఏది యేమైనా, అడవిలోకి ఒంటరిగా వెళ్లిన వినతిని తను వెంబడించి, అడ్డతీగెల ఉచ్చులో బిగించి చంపడం, ఆ తరువాత, ఓ అడవి జంతువు దెబ్బతీసినట్టుగా, ఒళ్లంతా గాయాలు యేర్పరచడం యెవ్వరూ చూళ్లేదు.

ఎవరో ప్రత్యక్షంగా చూసినట్టు సాక్ష్య మిచ్చేంత వరకూ తను వినతిని హత్య చెయ్యలేదనే చెప్పాలి.

చెదరిన గుండెల్ని కూడ గట్టుకుని "నేనా? వినతిని హత్య చెయ్యడమా?" అంది సుదతి అమాయకత్వం నటిస్తూ.

"అవును. నువ్వే. నువ్వే వినతిని హత్యచేసింది. అడవి జంతువు మీద బడితే దెబ్బలాడ్డం చేతగానిది కాదు వినతి. దాని మొలనున్న చక్రాయుధం అలానే వుందట. అడవి జంతువు మీద బడివుంటే, చక్రాయుధం చేత బట్టుకుని వుండేది. దురదృష్టవశాత్తు ఎంతలొంగిపోయినా, చచ్చి పోయేముందు జంతువుని ఒకటి రెండు సార్లయినా దెబ్బతీసి వుండేది. జంతువు రక్తం చక్రాయుధానికి అంటివుండేది. అలాంటి దేమీ లేదంటే, వినతి జంతువు వాతబడలేదు. హత్య చేయబడింది. రత్తకొండలో ఆమెను ద్వేషించే వారెవ్వరూ లేరు......ఇదంతా నీపనే" గుక్క తిప్పకోకుండా, యేక బిగిన సుదతి నేరం నిరూపిస్తూ ఉపన్యాస మిచ్చింది కొండ రాణి.!

ఆమెతార్కికం చూసి అవాక్కయింది సుదతి. ఎంత నేర్పుగా చేసినా, హత్య చెయ్యడంలో హంతకుడు తనను తాను బయటపెట్టుకుంటాడన్న విషయం మొదటిసారిగా ఆమెకు అవగతమయింది.

అయినా తనిప్పుడు చెయ్యగలిగిందేమీలేదు, కొండరాణి ఆరోపణల్ని మూర్ఖంగా మొండిగా త్రోసిపుచ్చడం తప్ప.

గుచ్చి చూస్తున్న కొండరాణి చూపుల్ని తప్పించుకుని యింకో దిక్కు చూస్తూ." అదేమీ నాకు తెలీదు......నేను వినతిని హత్య చెయ్యలేదు." అంది సుదతి యెప్పటిలా.

కాని, సుదతే వినతిని హత్య చేసిందన్న విషయం కొండరాణికి

అయితే, సుదతే హంతకి అని నిరూపించడానికి ఎలాంటి
ాక్ష్యాధారాలు లేవు. పైగా, వినతి యెలాగూ చనిపోయింది.
ి మిగిలిందల్లా సుదతి. ఆమె రాణి కాకతప్పదు రత్త
ండకు. అదే సుదతిగాకుండా, రత్తకొండలో యింకే స్త్రీ
యినా ఆ పని చేసివుంటే, తన వాదన చాలు. ఆ వ్యక్తికి
చ్ఛేదన శిక్ష వేసేది.
రెండో కంటికి కనపడకుండా సుదతి అతినేర్పుగానే హత్య
ంది.

ఆ హత్య యెవరైనా చూసి సాక్ష్యం యిచ్చివుంటే, ఇటు
దతిని సామాన్య స్త్రీలా శిక్షించనూ లేక, రత్తకొండ యువ
ిగా ఆమెను రక్షించు కోలేక తనునానా అవస్తలు పడేది.
ఆ ఆలోచనలు రాగానే కొండరాణి శాంతించింది కొంచెం.
దతి చేసిన పని ఆ గూడెనికి మంచి చెయ్యదు. కొండరాణి
స్సు ఏదో కీడు శంకిస్తోంది. రత్తకొండ రాణు లెప్పుడూ
ా పదవికోసం హత్యలు చేసిందిలేదు. నీతి దప్పింది లేదు.
"సుదతీ. నిన్ను దోషిగా నిరూపించి, నీకు శిక్ష వెయ్య
కి నాకు సాక్ష్యాధారాలులేవు. అయినా నాకు తెలుసు.
హత్య నువ్వే చేసావు. పదవీ వ్యామోహంతో చేసావు.
కొండ రాణి వంశం నీతి తప్పి యెరుగదు. దీనికి శిక్ష
ఒక్కర్తికే గాదు. రత్తకొండ రాజ్యానికే వస్తుంది. అదే
ో నాకు తెలియడం లేదు. కాని నామనస్సు చెప్తోంది.
ో కీడు కలగబోతోంది. మన వంశం, సంప్రదాయం
ు మన వ్యవస్తే, మట్టి కలవ బోతున్నాయి. దీనికంతకు
్యరాలవు నీవే అన్న విషయం గుర్తు పెట్టుకో" ఆవేశంగా
ి, అక్కడ ఉండలేక, తన గుడిసెకు వచ్చేసింది కొండరాణి.

1

కొండదేవత కపాలేశ్వరి పూజకు భారీగా సన్నాహాలు జరు
తున్నాయి.

రత్తకొండకు పది ఆమడల దూరంలో ఒక లోయ
'యేకుమాను' ఒకరకం చెట్టు ఉంది. దాన్ని నరికి తీస
కువచ్చారు పదిమంది, కొండరాణి పురమాయించిన స్త్రీలువెళ్లి

యేకుమాను సాధారణంగా వంద అడుగులకు తక్కు
పెరగదు.

కొండరాణి రత్తకొండకు రాణిగాకుండా, కొండదేవత కప
లేశ్వరికి పూజారిణి కూడా.

కొండ దేవత జాతరలో పూజారిణిని తీసుకెళ్లడానికి యేక
మాను ఉపయోగిస్తారు.

యేకుమాను యెప్పుడూ ఒకే చోట దొరకదు. అద
దేవతా వృక్షం. అది యే దిక్కున దొరుకుతుందో, అదెల
వుంటుందో, ఎంత దూరంలో దొరుకుతుందో కపాలేశ్వ
కొండరాణి కలలో కన్పడి చెప్తుంది, జాతరకు నెలరోజు
ముందుగా.

కఱ్ఱ పచ్చిదనం ఆరకుండా వాడేందుకు, జాతరకు రెండు
రోజుల ముందుగా మాత్రమే నరికి తీసుకు వస్తారు, కొండ
రాణి యిచ్చిన ఆనమాళ్ల ప్రకారం.

రెమ్మలు, కొమ్మలు లేకుండా సాపుగా నరికి సిద్ధంచేసిన
యేకుమాను చివరిలో కొండ రాణి కూచోవడానికి వీలుగా ఒక
అడ్డకఱ్ఱ మేకులు కొట్టి బిగిస్తారు.

యేకుమాను సిద్ధం అయింది, లాంచన ప్రాయంగా.

జాతరకు కావాల్సిన రెండోది, కపాలేశ్వరి విగ్రహం. కాపాలి
లోయలో కపాలేశ్వరి రాతివిగ్రహం ఉంది. అయితే, అర్చన

యి పోగానే, 'అనుపు' జరపడానికి వేరే విగ్రహం అవుసరం
ంది.

ఈ విగ్రహానికీ, కపాలిలోయలోని విగ్రహానికి యెక్కడా
ోలిక ఉండదు.

రాతి విగ్రహం చిరు నవ్వులు చిందించే ప్రసన్న వదన
ియిన దేవి అయితే, అర్చన విగ్రహం అలా కాదు భీభత్సం
ొల్పుతూ వుంటుంది. విగ్రహం శరీరం అంతా పసుపురంగు
ాయబడుతుంది. మెడ పై భాగం, మొహం తెల్లనిరంగు
ఉంటాయి. కళ్లకు రక్తవర్ణం వేస్తారు. సాధారణంగా
కళ్లు ఉరిమి ఆగ్రహంతో చూస్తున్నట్టు ఉంటాయి.
్రని పెదాలకు అటూయిటూ తెల్లని కోరలు, నొసలు మీద,
ట్లేస్తున్నప్పటి ముడతలు సన్నని గీతలతో దిద్ది ఉంటాయి.
ుడలో పుణుకుల పేరు వ్రేల్లాడుతున్నట్టు రంగు పూస్తారు.
విగ్రహానికి తల ఉండాల్సినచోట, మనుషుల కేశాల్ని అతి
ంచి దువ్వి ఉంచుతారు.

ఆ యేడాది కూడా రాత్రి తొలి జాము అయ్యాక జాతర
ారంభమైంది.

అవాళ పౌర్ణమేమో, నేలంతా పాలు ఒలికినట్టుగా, వెన్నెల
ండింది అంతటా.

కొండ రాణిని యేకుమాను మీద కూర్చోబెట్టి, తూగి
డిపోకుండా, తాళ్లతో గట్టిగా కట్టేసారు. కొండరాణి కుడి
తిలో, పసుపు కుంకుమలు అంటించి, మొనకు నిమ్మకాయ
ుచ్చిన చక్రాయుధం ఉంది.

ఆ చక్రాయుధం జాతర సమయంలో మాత్రమే ఉప
ాగిస్తారు. ఒక్క కొండరాణి మాత్రమే దాన్ని ముట్టు
ోవడానికి అర్హురాలు.

కపాలేశ్వరి మట్టిబొమ్మను భుజాన్నెత్తుకున్నప్పుడు, కొండ రాణిని కూర్చోబెట్టిన యేకుమాను నిలబెట్టినపుడు, దిక్కులు పిక్కటిల్లేటట్టు డోళ్లు, బాకాలు మ్రోగాయి. ఆ మీదట, విచిత్రమైన లయానుగుణంగా మ్రోగసాగాయి.

యేకుమాను యిప్పుడు ఒక బండికి కట్టబడింది. దాని ముందు, కపాలేశ్వరి బొమ్మను మోస్తున్న స్త్రీ నడుస్తోంది.

యేకుమాను బండిమెల్లగా కదలుతోంది, జనంతోస్తుంటే.

సన్నగా, సాపుగా, నిటారుగా ఆకాశంలోకి పొడుచుకుని పోయిన యేకుమాను ఊగుతోంది సన్నగా, బండి కదులుతుంటే

ఇంకాస్త యెక్కువుగా కదిలితే, మాను ఫెళ్లున రెండుగా విరిగిపోయి, మాను చివరలో కట్టబడిన కొండరాణి నేలగూలి, తల పగిలి చస్తుందేమోనన్న భీతి కలిగిస్తోంది, చూసేవాళ్లకు.

బండి వెనుక తండోపతండాలుగా జనం బయలు దేరారు.

ప్రతీ వ్యక్తివద్ద, ఒక కోడో, గొర్రె పోతో, యెనుబోతో ఉంది, వారి వారి స్తోమతులను తెలియజేస్తూ.

వినలి ఆకస్మిక మరణం తరువాత, వర్మకు తోడుగా ప్రభావతి అనే అమ్మాయిని యిచ్చింది కొండరాణి.

వర్మ, ప్రభావతి ఒక జట్టుగా బయలు దేరారు.

రత్తకొండ మిగతా ప్రజలేగాకుండా, ప్రభావతి చేతిలో యేజంతువూ లేదు. వర్మ ఆశ్చర్య పోయాడు.

“అమ్మ వారికి బలి యివ్వడానికి కోడో, గొర్రో తీసు కెళ్తున్నారు ప్రతి ఒక్కరూ. నివేదీ తీసుకెళ్లడంలేదేం?” అన్నాడు వర్మ.

“నేనేం తీసుకెళ్లక్కర్లేదు” అంటూ, నవ్వింది ప్రభావతి.

ప్రభావతి కళ్లల్లో మెరిసిన మెరుపులు వర్మను రాత్రి అను భవాల జ్ఞాపకాల్లోకి లాక్కుపోయాయి.

కొండజాతి స్త్రీతో సంపర్కం యెలాగుంటుందో మొదటి సారిగా అనుభవంలోకి వచ్చిందతడికి.

ఆమె అంతట ఆమె రాత్రి తొలి జాము అయ్యాక వర్మ గుడిసెకు వచ్చింది.

"నన్ను నేను అర్పించుకుంటున్నాను. ఆనందించు" అంటూ వివస్త్ర అయి యెదురుగా నిలుచుంది, తినమంటూ చేత ఉంచిన మిఠాయిలా.

వాత్సాయన కామసూత్రాల్లో చెప్పిన వివిధ బంధనాల్లో సుఖాన్ని అతడికి చిలికి యిచ్చింది ప్రభావతి.

నీరసం, నిర్వీర్యత వర్మ దరి చేరకుండా, ప్రతి రెండుగంటల కూ అరుదైన ఓషధుల సారం కలిపిన పాలు మట్టి పాత్రలో నిండుగా ఆమె వర్మకు అందించి త్రాగించేది..

రేయంతా ప్రభావతి పొందులో జాగరణ సలిపినా,అతడి ఉత్సాహం, ఉత్తేజం, శక్తిరవంత సడలలేదు. కాని, యేదో వింతమత్తు ఆవరించి ఉన్నట్టుగా ఉంది అతడికి.

నేలను, నీటిని, ఆకాశాన్ని జయించిన మానవుడు చుక్క ల్లోకి కూడా చొచ్చుకుపోయి అక్కడ నివాస మేర్పరచు కోవాలని ఆలోచిస్తున్నాడు. ఇలాంటి యుగంలో, రత్తకొండ లాంటి సమాజం ఒకటి ఉండడమే ఒక పెద్ద విచిత్రం అను కున్నాడు వర్మ, జాతరకు జరుగుతున్న తంతు చూస్తూ.

లయాన్వితంగా మ్రోగుతున్న డోళ్ళు, బాకాలు అనిర్వచ నీయమైన ఉత్తేజాన్ని నింపుతున్నాయి జనంలో.

జాతర జనం ఊరి దాటి కాపాలి లోయ దిక్కుగా సాగి పోతోంది.

వర్మ, ప్రభావతికి కాస్త దూరంలో శాస్త్రి, సుదతి జట్టు గా నడుస్తున్నారు.

జాతర జనం కాపాలి లోయ చేరుకునే సరికి గంటకుపైగ
టైము పట్టింది.

కాపాలిలో ప్రత్యేకత యేమీలేదు. అక్కడ కాపాలేశ్వరిః
రత్తకొండకు వచ్చిన కొండరాణి పూర్వీకు లెవ్వరో స్థాపించారు

కపాలేశ్వరి విగ్రహం చాలాచిన్నది. దానికి కాస్త వెనుగ్గా
పెద్ద బండవుంది. బండకు రెండు గజాల దూరంలో పెద
మర్రిచెట్టు ఉంది. ఆలాంటి చెట్లు, బండలు, వలయాకారంలో
ఉండి, మధ్య చదునైన ప్రదేశం ఉంది.

ప్రతి సంవత్సరం జాతర జరపడానికి రెండు రోజుల
ముందుగా, కొండరాణి మనుషులు కొందరొచ్చి, కాపాలి
లోయకు పోయే మార్గం, లోయలో జాతర జరిగె ప్రదేశం,
శుభ్రం చేసి ఉంచుతారు.

జనంలోయలోకి ప్రవేశించగానే, వలయాకారంగా యేర్పడి
నుంచున్నారు.

కపాలేశ్వరి రాతి విగ్రహం ప్రక్కగా ఉత్సవ విగ్రహం ఉంచ
బడింది.

పది మంది సాయం పట్టి, యేకువాను మెల్లగా వంచి,
దాని చివర్న కట్టి తీసుకెళ్లిన కొండరాణిని నేలకు దింపారు

అంతటితో యేకుమాను ఉపయోగం అయిపోయింది. గత
సంవత్సరం తెచ్చిన యేకుమాను ప్రక్కగా, యీా సవంత్సరంది
ఉంచ బడింది.

కొండరాణి కపాలేశ్వరికి ప్రణామంచేసింది, ఉధృతంగా మ్రో
గిన డోళ్ల మోతల మధ్య.

ఆ మీాదట రత్తకొండ ప్రజ ఒకరి తర్వాత ఒకరు తమ
తో తెచ్చిన బలుల్ని విగ్రహం ముందుంచితే, ఏవో మంత్రాలు
పఠిస్తూ, ఆ జంతువుల తలల్ని నరికేయ సాగింది కొండరాణి

కన చేతనున్న చక్రాయుధంతో.

జంతువుల తలలు తెగి నేలమీద పడి రక్తంచిమ్ముతుంటే 'జై కపాలేశ్వరి.'' అంటూ జనం నినాదాలు చేస్తున్నారు ోయ గింగురు పెట్టేలా.

బలి యివ్వడం అయ్యాక, బలి సమర్పించిన వ్యక్తి, కాపాలిక ు నమస్కరించి, చిందిన రక్తంలో వేలుముంచి, బొట్టు పెట్టుకుని, వెనక్కి వచ్చి తన స్థానంలో నుంచుంటున్నది.

ఉండలోంచి వచ్చిన దారంలాగు జనం ఒక క్రమంలో వెళ్లి ేవికి తమ బలుల్ని సమర్పించు కుంటున్నారు.

''దేవికి మనం బలి యివ్వక పోయినా, ప్రణామంచేసైనా ద్దాం పద'' అంది ప్రభావతి, వర్మతో.

వాళ్లిద్దరే ఆఖరుకు మిగిలి పోయారు. వారు దేవికి నమ స్కరించి వచ్చేస్తే, ఆ సంవత్సరానికి జాతర ముగిసినట్టే. నం తిరుగు ప్రయాణం ఆరంభిస్తారు.

వారు వెళ్లి రావడం కోసమే ఆగినట్టు జనం చూస్తున్నారు ిరిద్దరి వైపు,'' అయితే పద''.

వర్మ ముందుకు కదిలాడు. అంతమందిలో ఆమె కోరిక దనలేక పోయాడు.

అతడి వెనుగ్గా ప్రభావతి నడిచి వెళ్లింది.

జాతర యిహ ముగుస్తోందన్న సంతోషంవల్ల కాబోలు ం ''జై. జై. కాపాలికా.'' అంటూ మూకుమ్మడిగా అరవ గారు.

వర్మ ముందు, ఆ వెనుక ప్రభావతి నడుస్తుంటే, జనం ులువెయ్యడం చూసి శాస్త్రి రక్తంమరగసాగింది, యీర్ష్యతో.

రత్తకొండ ప్రజలు వర్మకేదో ప్రత్యేక సన్మానం చేస్తున్న ుగా అనిపిస్తోంది శాస్త్రికి.

ఎందుకంటే, అంతకు ముందు, పావుగంటముందు, తను
సుదతి దేవికినమస్కరించి వచ్చారు. సుదతి గొర్రె పోతు బ
యిచ్చింది. ఇంత పటాటోపం జనం చెయ్యలేదు.

"వర్మ కెందుకీ స్పెషల్ ట్రీట్‌మెంటు? యీ కొండజా
అతడిలోయేం చూసిందని యీ గౌరవం?"

ఈర్ష్యనిండిన కళ్లతో వర్మవైపు తదేకంగా చూస్తున్నాడ
శాస్త్రి.

వర్మ దేవి విగ్రహం వద్దకు హుందాగా నడిచి వెళ్లాడు
భక్తి ఉట్టిపడేలా కళ్లుమూసుకుని, చేతులు జోడించి, దే
ముందు ప్రణమిల్లాడు.

అదే సమయంలో మిన్ను ముట్టేలా, దిక్కులు బ్రద
లయ్యేలా డోళ్లు, బాకాలు పెద్ద యెత్తున మోగాయి.

కోళ్లు, గొర్రెలు, యెనుబోతుల తలల్ని నరికి, వాటి రక్త
అప్పటికే చవిచూచిన కొండరాణి చేతిలోని చక్రాయుధం గాలి
లోకి లేచింది.

శాస్త్రి గుండె ఆగిపోయింది. ఓరి దేవుడా. ఇందుకా
వర్మను అంత ప్రత్యేకంగా చూసారు యీ కొండప్రజ.......
అతణ్ని రక్షించు. అతడు యీ దిక్కుమాలిన చావు చావడానికి
వీల్లేదు..

అప్రయత్నంగా ఓ మూగ ప్రార్థన శాస్త్రి గుండెలోంచి
వెలువడింది.

ఇంకో క్షణంలో వర్మ తలకాయ తెగి నేలమీద బంతిలా
దొర్లి వుండేదే, అయితే, ఆదే క్షణంలో, గాలిలో తుపాకీ
మోతలు, "బలి నిలపకపోతే, కాల్చిపారేస్తాం" అన్న అరుపులు
బిగ్గరగా విన్పించాయి.

కాపాలేశ్వరికి నమస్కరిస్తున్న వర్మ ఆశ్చర్యంగా కళ్ల

ప్పాడు.

తన రక్తం రుచి చూడ్డానికి సిద్ధంగా గాలిలోకి లేచిన ండరాణి చేతిలోని చక్రాయుధం చూడగానే, రవంతలో తను ృత్యువునెలా తప్పించుకున్నాడో అర్ధం చేసుకున్నాడు వర్మ. తని గుండెలు జలదరించాయి భయంతో.

అప్పటికే, సబిన్స్పెక్టరు సీతాపతి, అయిదుగురు పోలీసులు ర్మను చుట్టూ ముట్టారు, అతనికే ప్రమాదం కలగకుండా.

"పదండివర్మా! ఇక్కడ మీరుండడం ప్రమాదకరం. శాస్త్రి ారేరీ?" అంటూ శాస్త్రి కోసంచూపు విసిరాడు సీతాపతి.

శాస్త్రి ముందుకు నడిచాడు. అదే సమయంలో గుప్తా ుందుకు వచ్చాడు. అతణ్ని చూడగానే, శాస్త్రి, వర్మల శ్చర్యానందాలకుమేరలేదు.

పోలీసు రక్షణలో, వర్మ, శాస్త్రిలు అప్పటికప్పుడే, తిరుగు పయాణం కట్టారు. చింతపల్లికి.

"సీతాపతిగారూ. మీరు సమయానికి పోలీసు సిబ్బందితో చ్చి వర్మను రక్షించినందుకు మీకు నా ధన్యవాదాలు. యితే నా కోసందేహం?" అన్నాడు శాస్త్రి త్రోవలో.

"చెప్పండి." అన్నాడు సీతాపతి, సమాధానం యివ్వడానికి న సంసిద్ధతను తెలియజేస్తూ.

"గత వారం రోజులుగ నేను రత్నకొండలో ఉన్నాను. ంతేగాదు రాణి రెండో కూతురయినసుదతితో ఎంతో చను గా, స్నేహంగా కూడా వున్నాను. అయినా, ఆఖరి క్షణం రకూ, మావర్మ కాపాలేశ్వరికి బలి పశువు కాబోతాడని లగానయినా గ్రహించలేకపోయాను. అలాంటిది మీరొచ్చి ాడ్నెలా రక్షించగలిగారు? ఈ మిస్టరీ విడదీయండి," న్నాడు శాస్త్రి.

వర్మ మాటలుడిగి, జరుగుతున్నదంతా తనుకలలో చూడ్డ
లేదుగదా అన కుంటూ ఉన్నాడు.

సీతాపతి, గుప్తావైపు తిరిగి "మీ స్నేహితునికి జవా
మీరిస్తే నే బావుంటుంది" అన్నాడు నవ్వుతూ.

గుప్తా చెప్పసాగాడు.

"రత్తకొండ గురించి, అక్కడి సామాజిక వ్యవస్థ గురిం
యెప్పుడో యెక్కడో చదివాను. అయితే, రెడ్డి మొ
మొదట ఆ పేరు చెప్పినపుడు, ఆ వూరు, ఆ పేరు పరిచం
మైందిగానే అనుకున్నాను గాని, దాని గురించి యెంత ఆ
చించినా జ్ఞప్తికి రాలేదు. నేను విశాఖపట్నం వెళ్లిపోయాన
రత్తకొండను మర్చిపోదామనుకున్నాను. మరుపురాలేదు.

నా చదువు మూలకు నెట్టాను. యూనివర్సిటికి పోం
యాంత్రపోలజీ మీద పుస్తకాలు తిరగేయసాగాను. రోజుల్న
తరువాత, రెండు వందలకు పై చిలుకు పుస్తకాలు క్రిం
మీద వేసి పారెయ్యగా నా ప్రయత్నం ఫలించింది. ఒ
పుస్తకంలో రత్తకొండ పేరుంది. కాని దాని గురించి పూ
వివరాలు కావాలంటే, కలెక్టరాఫీసు ఆర్కైవ్స్‌లో దొరుకుతాం
అని ఉంది.

అలా రత్తకొండ గురించి విషయసేకరణ చేసాను. ర
కొండ ఆడవాళ్ల రాజ్యం, లెస్బియనిజమ్ చట్టరీత్యా అమ
జరుపబడుతున్న అతి అరుదైన సాంఘిక వ్యవస్థల్లో అదొక
మొదలైన సంగతులు నాకు విచిత్రంగా, తమాషాగా అనిపిం
నా, మీకు కలిగే ప్రమాదం శంకించిన విశేషం ఒకటుంది
అదే మానవబలి. రత్తకొండ స్త్రీలు తమ కొండ దేవ
కాపాలేశ్వరికి మగవాణ్ని బలియివ్వడం ఆచారం. అది ప్ర
పదేళ్లకూ యివ్వ బడుతుంది.

1910 లో అలా యివ్వబడిన ఓ బలిగురించి పూర్తివర్ణన
ంది. ఆ రికార్డులో. ఇది 1970. అంటే, మానవ
ి యివ్వాల్సిన సంవత్సరం. అంతేగాదు, మానవ బలి
ివ్వడానికి ఎన్నుకోబడిన వ్యక్తికుండాల్సిన అర్హతలగురించి
ాడా అందులో రాసిఉంది. మన వర్మ ప్రమాదంలో ఉన్నా
ి ఆ క్షణంలోనే నా కనిపించింది.

అంతేగాదు. ఒకసారి, రత్తకొండ అడవుల్లో తప్పిపోయి,
రి కనిపించకపోయిన యువకుడి గురించి చదివాను పేపర్లలో.
సంవత్సరం 1960. నా కెందువల్లనో ఆ సంవత్సరం,
వార్త గుర్తుంది. క్షణం ఆలస్యం చెయ్యకుండా చింతపల్లి
ుగెత్తుకొచ్చాను. సబిన్స్పెక్టరు సీతాపతికి రెడ్డి
్రా అన్ని సంగతులూ చెప్పాను. సీతాపతి మొదట నమ్మ
ు. నేనే పట్టుబట్టాను. పందెంకాసాను. దాంతో,
ిన్స్పెక్టరు సీతాపతి తన బలగంతో కదిలాడు. దేవుడి కృప
్ల సమయానికి చేరుకొన్నా..'' అని ముగించాడు గుప్త.

''చాలా విచిత్రంగా ఉందికదూ......అందుకే......కపాలే
రికి అర్పించే నైవేద్యంగా వర్మను గుర్తించి స్పెషల్ ట్రీట్
ంట్ యిచ్చారు. అదినా కర్మం కాలేదు, చివరివరకూ. నాకో
దేహం ఉంది....... మేం అక్కడికి పోకుండా వుంటే,
ానవ బలి యెలాగిచ్చేవారు?'' అన్నాడు శాస్త్రి.

''అదా?......అదో మిస్టరీ......రత్తకొండ ప్రజల నమ్మకం
ిమంటే, కపాలేశ్వరి తనకు బలి యివ్వాల్సిన మనిషిని
ే రప్పించుకుంటుంది. ......వాళ్ళ నమ్మకంలో నిజం
ది.......లేకపోతే, పట్నం వదిలి వెళ్ళని మీరు, స్నేహి
ష్టి చూసేనెపం మీద చింతపల్లి వెళ్ళడం యేమిటి,
ివెళ్ళాక, అక్కడనుంచి యెక్కడో అడవుల మధ్యలో ఉన్న

రత్తకొండకు పంతంబట్టి బయలు దేరడమేమిటి...వారి నమ్మకంలో అర్థం ఉందనిపించడంలేదూ?''

''మరయితే, కపాలేశ్వరికి బలి అయిపోకుండా యీసారి నేనెలా తప్పించుకున్నాను?'' అడిగాడు వర్మ.

''యేమో. ఆ ప్రశ్నకు మాత్రం జవాబీయలేను. ఆ రికార్డ్సులో మాత్రంలేదు.'' అన్నాడు గుప్త, తన అశక్తత వెలిబుచ్చుతూ.!

ఒక్క క్షణం దీర్ఘంగా ఆలోచించి అన్నాడు శాస్త్రి. ''ఆ ప్రశ్నకు సమాధానం నేనివ్వగలను. సుదతి, కొండరాణి రెండో కూతురు రాజ్య కాంక్షతో వినతిని హత్యచేసింది. ఆ విధంగా రత్తకొండ రాణి వంశానికి కపాలేశ్వరి పెట్టిన నియమం తప్పింది. అంతేగాదు, కొన్ని స్వప్రయోజనాల కోసం. నీతి బాహ్యాల్ని క్షమించి వదిలి వేయసాగింది కొండరాణి, బహుశా అందువల్లనేమో, కపాలేశ్వరి తన బలిని తిరస్కరించింది.''

''ఏది యేమైన మన వర్మ రక్షింపబడ్డాడు'' అంటూ సీతాపతి తను యెక్కిన కంచర గాడిదను అదిలించాడు, త్వరగా పోవడంకోసం అతని వెనుక, మిగతా వారు యెక్కిన గాడిదలు కూడా పరుగెత్త సాగాయి. చింతపల్లి వైపు.

—:అయిపోయింది:—